విలేఖరులు కావలెను
రాయల్ జర్నలిజం ROYAL JOURNALISM
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 236 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 236 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 27 FRIDAY SEPTEMBER 2024 | PAGES : 8 | Rs :2-00


## బిల్కిస్ బానో కేసు.. గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో చుక్కెదురు



దిల్లీ: గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. బిల్కిస్ బానో కేసుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలను తీర్పు నుంచి తొలగించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ కేసులో దోషులుగా తేలిన 11 మంది దోషుల శిక్షాకాలం ముగియకముందే దానిని మాఫీచేసి (రెమిషన్ ఇచ్చి) వారిని గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడాన్ని తప్పుబడుతూ సుప్రీం కోర్టు గతేడాది కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వం దోషులతో కుమ్మక్కైనట్లుందని వ్యాఖ్యానించింది. తీర్పులో ఈ వ్యాఖ్యలను తొలగించాలంటూ గుజరాత్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రభుత్వతీరును మరోసారి ఎండగడుతూ పిటిషన్‌ను కొట్టివేసింది. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచారం, ఆమె కుటుంబంలో ఏడుగురు సభ్యుల దారుణ హత్య కేసులో 11 మంది దోషుల విడుదల చెల్లదంటూ జనవరిలో సుప్రీం తీర్పునిచ్చిన సంగతి తెలిసిందే. గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని, రెండు వారాల్లోగా దోషులను మళ్లీ జైల్లో పెట్టాలని ఆదేశించింది. " లేని అధికారాన్ని గుజరాత్ ప్రభుత్వం వాడుకుంది. అది చట్ట ఉల్లంఘనే. ఆ ప్రాతిపదికన చూసినా రెమిషన్ ఉత్తర్వుల్ని కొట్టివేయాల్సిందే. సుప్రీంకోర్టు తీర్పును ఉపయోగించుకుని, చట్టాన్ని ధిక్కరించి, దోషులకు శిక్ష తగ్గించారని చెప్పడానికి ఇదో తిరుగులేని ఉదాహరణ. విచక్షణాధికారాన్ని గుజరాత్ దుర్వినియోగం చేసింది" అని అప్పట్లో సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

**2002 నాటి ఘటన..**

2002లో గోధ్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో మతపరమైన అల్లర్లు జరిగినప్పుడు భయాందోళనతో పారిపోతున్న బిల్కిస్ బానో (అప్పటి వయసు 21 ఏళ్లు) అత్యాచారానికి గురయ్యారు. ఆ సమయంలో ఆమె ఐదు నెలల గర్భిణి. ఆమెపై దారుణానికి ఒడిగట్టడంతో పాటు ఆమె మూడేళ్ల కుమార్తె సహా కుటుంబ సభ్యుల్లో ఏడుగురిని హతమార్చడం పెను సంచలనమైంది. 11 మంది నిందితులకు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం 2008 జనవరి 21న యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. తర్వాత బాంబే హైకోర్టు కూడా దీన్ని సమర్థించింది. (సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని, సాక్షులకు ముప్పు ఉంటుందని బానో అనుమానాలు వ్యక్తం చేయడంతో అప్పట్లో విచారణను అహ్మదాబాద్ నుంచి ముంబయికి మార్చారు.) దోషులు 15 ఏళ్లు కారాగారంలో గడిపారు. అనంతరం తనను విడుదల చేయాలంటూ వారిలో ఒకడు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో దానిని పరిశీలించాలని సర్వోన్నత న్యాయస్థానం గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో నిందితులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సిఫార్సు చేశారు. 2022 ఆగస్టు 15న దోషులంతా విడుదలయ్యారు.

## ప్రాయశ్చిత్తం కోసమే తిరుమలకు జగన్: ఎమ్మెల్యే జ్యోతుల



జగ్గంపేట: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం ప్రశాంతంగా ఉందని, జగన్ తిరుమల వెళ్లడం విద్వేషాలు రెచ్చగొట్టే కార్యక్రమమేనని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. జగన్ సీఎంగా ఉన్నప్పుడు సంప్రదాయాలు పాటించలేదని విమర్శించారు. ప్రాయశ్చిత్తం కోసమే ఆయన తిరుమలకు వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. రెచ్చగొట్టేలా వైకాపా ఎమ్మెల్యేల తిరుపతి యాత్ర ఉందని మండిపడ్డారు. మత సామరస్యం దెబ్బతీసేందుకు ప్రణాళిక ప్రకారం కుట్ర జరుగుతోందని ఆరోపించారు. నియమాలు, నిబంధనలు పాటించి జగన్ తిరుమలకు వెళ్లాలని డిమాండ్ చేశారు.

## కుళ్లు రాజకీయాలు చేస్తే.. ప్రజలు కుళ్లబొడిచేస్తారు జాగ్రత్త



అమరావతి: కుళ్లు రాజకీయాలు చేస్తే.. ప్రజలు కుళ్లబొడిచేస్తారు జాగ్రత్త అని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. కలుగుల్లోంచి బయటకొచ్చిన వైకాపా నేతలు పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారని మండిపడ్డారు. పేర్ని నాని, కొడాలి నాని నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ చేసినోళ్లను వదిలిపెట్టబోమని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మొత్తం నీట మునిగితే వైకాపా నేతలంతా ఎక్కడికి వెళ్లారని నిలదీశారు. జిల్లా ప్రజల బాగోగుల కోసం తాపత్రయ పడిన చంద్రబాబుపై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. పిచ్చివాగుడు కట్టిపెట్టి ప్రజా సమస్యలపై చర్చకు రావాలని కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు.

## పోలీస్ అధికారులతో నేర సమీక్షాసమావేశం




- పెండింగ్ కేసుల విచారణ వేగవంతంగా నిర్వహించాలి
- బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై కఠిన చర్యలు
- ఒంటరి మహిళలు, వృద్ధుల గృహాలను సందర్శిస్తూ ఉండాలి
- బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం,బాపట్ల,సెప్టెంబర్ 26:అసాంఘిక కార్యకలాపాల కట్టడికి కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. ఎస్పీ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు బాపట్ల జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ నేర సమీక్షాసమావేశం నిర్వహించారు. గంజాయి, ఎస్సీ ఎస్టీ, మిస్సింగ్ కేసులు, మహిళా సంబంధిత నేరాలు ఫోక్సో కేసులు, దొంగతనాలు, తీవ్రమైన నేరాలు, రౌడీ షీటర్ల పాత నేరస్తులపై నిఘా, పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్ లు, రోడ్డు ప్రమాదాలు, సీసీ కెమెరాల ఏర్పాటు సంబంధిత అంశాల గురించి సమీక్షించారు. వివరాలను స్క్రీన్ పై ప్రదర్శిస్తూ సంబంధిత అధికారుల నుండి కేసు వివరాలను, దర్యాప్తు చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకొని కేసు ఫైల్స్ ను పరిశీలించారు. నేరాల కట్టడికి తీసుకుంటున్న చర్యల గురించి, వీక్లీ ప్లాన్ అఫ్ యాక్షన్ లో భాగంగా జిల్లా పోలీస్ అధికారులు నిర్వహిస్తున్న కార్యక్రమాలు గురించి అడిగి తెలుసుకున్నారు. గతవారం జరిగిన లోక్ అదాలత్ లో రాజీమార్గం ద్వారా ఎక్కువ కేసులు పరిష్కరించిన బాపట్ల పట్టణ సీఐ జానీ అహ్మద్ కి, నేరాలు ఛేదించడంలో విశేష కృషి చేసిన ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా విక్రయాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. గంజాయి సంబంధిత కేసులలో గతంలో అరెస్ట్ కాబడిన ముద్దాయిలపై నిఘా ఉంచాలన్నారు. ఫార్వర్డ్ బ్యాక్వర్డ్ లింక్ కేజీలను కనుగొని పూర్తిస్థాయి నెట్వర్క్ ను ఛేదించాలన్నారు. పగలు రాత్రివేళ గస్తీలు ముమ్మరం చేయాలన్నారు. పోలీసు సిబ్బంది సమర్థవంతంగా గస్తీ నిర్వహించి దొంగతనాలు, ఇతరు నేరాలను కట్టడి చేయాలన్నారు. అనుమానితులు తారసపడితే వారిని విచారించాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకునే ప్రదేశాలపై దృష్టి సారించాలన్నారు. ఆ ప్రదేశాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకోవడానికి గల కారణాలను అధ్యయనం చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అటువంటి ప్రదేశాలలోనే ఎక్కువగా వాహన తనిఖీలు నిర్వహిస్తూ హెల్మెట్ యొక్క ఆవశ్యకత గురించి, సీట్ బెల్ట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు మరింత కఠినంగా ఉండాలన్నారు. పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించే గ్రామాలలో ప్రజలతో సమావేశాలు నిర్వహించడంతోపాటు ఆ గ్రామంలోని పాత నేరస్తులు యొక్క కదలికలను కూడా తెలుసుకోవాలన్నారు. తద్వారా నేరాలను తగ్గించవచ్చునన్నారు. నేరాలను ఛేదించడంలో సిసి కెమెరాల పాత్ర చాల కీలకమన్నారు. జిల్లాలో సిసి కెమెరాలు అవసరమైన ప్రదేశాలను గుర్తించి జాబితాను సిద్ధం చేసి కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా పోలీస్ లను అభినందించారు. ఎస్పీ నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, బాపట్ల డిఎస్పి జి.రామాంజనేయులు, సీసీఎస్ డిఎస్పీ పి.జగదీష్ నాయక్, ఏఆర్ డిఎస్పి ఎస్.చంద్రమోహన్, ఎస్.బి సిఐ జి.నారాయణ, డిసిఆర్బి సీఐ బాల మురళీకృష్ణ, జిల్లాలోని సిఐలు, అర్.ఐ లు, ఎస్ఐలు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల రద్దుకు భాజపా వెనకాడదు

### చిదంబరం కీలక వ్యాఖ్యలు



దిల్లీ: కేంద్రంలో భాజపా సర్కార్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పి.చిందంబరం తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వేషన్లను పూర్తిగా రద్దు చేసేందుకు కాషాయ పార్టీ వెనకాడదంటూ వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాజ్యాంగం ప్రమాదంలో ఉందని.. భాజపా మూడోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని కాంగ్రెస్ ఎన్నికల ముందు ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై అడిగిన ప్రశ్నకు చిదంబరం స్పందించారు. "రాజ్యాంగాన్ని భాజపా కచ్చితంగా సవరిస్తుంది. అందుకోసం వారు ప్రయత్నిస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు విఘాతం కలిగిస్తుంది" అని ఆరోపించారు.డిజిటల్ లావాదేవీలు భారత్ సాధించిన పురోగతిని ఉద్దేశిస్తూ మోదీ సర్కార్‌ను చిదంబరం అభినందించారు. "నగదు అవసరం లేకుండా డిజిటల్ విధానంలో పేమెంట్లు జరుగుతున్నాయి. ఇది అభినందించదగిన విషయం. అయితే.. జర్మనీ, యూరప్‌లలో పూర్తిగా నగదురహిత సమాజం ఏర్పడలేదు. ఇక్కడ కూడా అంతే. పెద్దనోట్ల రద్దు ప్రకటన నాటికి చెలామణిలో ఉన్న నగదు రూ.16-17 లక్షల కోట్లు. నేడు అది రూ. 34 లక్షల కోట్లకు చేరింది. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో డిజిటల్ పేమెంట్‌కు బదులు.. ప్రజలు నగదు కోరుకుంటున్నారు. దాన్ని వారినుంచి దూరం చేయలేం" అని పేర్కొన్నారు.

## ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం నోటీసులు



అమరావతి: ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘానికి(అప్సా) రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సాధారణ పరిపాలన శాఖ షోకాజ్ నోటీసులు జారీ చేసింది.ఏపీ సచివాలయ సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో తెలపా లని అందులో పేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై వివరణ కోరింది. సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అందుబా టులో లేకపోవడంతో అప్సా తరఫున కార్యదర్శి కృష్ణ, ఇతర ఆఫీసు బేరర్లు సమాధానమిచ్చారు. వ్యక్తిగత హోదాలోనే వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ప్రభుత్వానికి వారు వివరణ ఇచ్చారు. సచివాలయానికి వెలుపల కార్యకలాపాలపై ఎప్పుడూ సంప్రదించలేదని సాధారణ పరిపాలన శాఖకు తెలిపా రు. ఎన్నికల్ కోడ్ ఉల్లంఘించి ఉంటే ఆయనపైనే చర్యలు తీసుకోవాలని లేఖలో కోరారు. ఒక వ్యక్తి గురించి సంస్థ గుర్తింపు రద్దు చేసే నిర్ణయం తీసుకోవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం నుంచి తప్పుకుంటున్నట్లు కార్యదర్శి కృష్ణ ప్రకటించారు.

## 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్లను ఆవిష్కరించిన ప్రధాని మోదీ



దిల్లీ: దేశీయంగా అభి వృద్ధి చేసిన మూడు సూపర్ కంప్యూటర్లను ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. శాస్త్రీయ పరిశోధనల కోసం రూ.130 కోట్లతో పుణె, దిల్లీ, కోల్‌కతాలో ఏర్పాటు చేసిన 'పరమ్ రుద్ర' సూపర్ కంప్యూటర్ల ను నుంచి ఆయన దిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వాతావరణ పరిశోధనల కోసం రూ.850 కోట్లతో రూపొందించిన హై-పెర్ఫామెన్స్ కంప్యూటింగ్ సిస్టమ్‌ను సైతం ప్రధాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ రోజును శాస్త్ర, సాంకేతిక రంగంలో చాలా గొప్ప విజయాలు సాధించిన రోజుగా పేర్కొన్నారు. సాంకేతిక విప్లవ యుగంలో కంప్యూటింగ్ సామర్థ్యం జాతీయ సామర్థ్యానికి ప్రత్యామ్నాయంగా మారిందన్నారు. సాంకేతిక, కంప్యూటింగ్ సామర్థ్యంపై ఆధారపడని రంగమంటూ ఏదీ లేదని తెలిపారు. ఈ సాంకేతిక విప్లవంలో మన వాటా బిట్స్, బైట్స్‌లో కాదు.. టెరా బైట్లు, పెటా బైట్లలో ఉండాలన్నారు. భారతదేశం సైన్స్, టెక్నాలజీ, పరిశోధనలకు ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందన్నారు. సొంతంగా సెమీకండక్టర్ ఎకో సిస్టమ్‌ను నిర్మించడంతో పాటు ప్రపంచంలోని సరఫరా గొలుసులో కీలకంగా ఉన్నట్లు పేర్కొన్నారు. సైన్స్ ప్రాముఖ్యత కేవలం ఆవిష్కరణలు, అభివృద్ధి వరకే పరిమితం కారాదన్న ప్రధాని.. దేశంలో ఆఖరి పౌరుడి ఆకాంక్షలను సైతం నెరవేర్చేలా ఉండాలన్నారు.

## జనసేనలో చేరిన బాలినేని, ఉదయభాను, రోశయ్య-పోస్టులపై ఉత్కంఠ ?



అమరావతి: ఏపీలో వైసీపీ ప్రభుత్వం అధికారం కోల్పోయాక ఆ పార్టీని వీడిన ముగ్గురు కీలక నేతలు బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయ భాను, కిలారి రోశయ్య ఇవాళ జనసేన పార్టీలో చేరారు.వీరితో పాటు మరికొందరు స్థానిక నేతలు కూడా పార్టీ కండువాలు కప్పుకున్నారు. ఇప్పటికే వీరు పార్టీలో చేరేందుకు పవన్ కళ్యాణ్ క్లియరెన్స్ ఇవ్వడంతో ఇవాళ భారీగా తరలివచ్చి జనసేనలో చేరిపోయారు. అయితే వీరికి ఇచ్చే పదవులపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది.గతంలో వైసీపీలో కీలకంగా పని చేసిన నేతలు బాలినేని శ్రీనివాస రెడ్డి, సామినేని ఉదయ భాను, కిలారి రోశయ్య తాజాగా ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. పవన్ ను కలిసి జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపారు. దీంతో వారిని ఇవాళ ఆహ్వానించి ఒకేసారి కండువాలు కప్పేశారు. వీరితో పాటు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ యువజన విభాగం నేత అవనపు విక్రమ్, ఉమ్మడి విజయనగరం జిల్లా డి.సి.ఎం.ఎస్. ఛైర్ పర్సన్ అవనపు భావన కుడా జనసేన పార్టీలో చేరారు. ఒంగోలుకు చెందిన వ్యాపారవేత్త కంది రవిశంకర్, నెల్లూరుకు చెందిన సినీ నిర్మాత చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా పార్టీలో చేరారు.ఇవాళ పార్టీలో చేరిన నేతలకు పవన్ కీలక సూచన చేశారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, పల్లె పల్లెకు జనసేన పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు. మరోవైపు ఇవాళ పార్టీలో చేరిన నేతలకు ఇచ్చే పదవులపై ఉత్కంఠ నెలకొంది. వీరిలో కొందరికి త్వరలో నామినేటెడ్ పదవులు ఇచ్చి ఆ తర్వాత ఎమ్మెల్సీ అవకాశం ఇస్తారని తెలుస్తోంది. గతంలో మంత్రిగా పనిచేసిన బాలినేని వంటి వారికి ఇందులో ముందుగా ప్రాధాన్యం లభించవచ్చని చెప్తున్నారు. అయితే వీరి నియోజకవర్గాల్లో కూటమి నేతల వ్యతిరేకత కూడా ఇందులో కీలకంగా మారబోతోంది.

# ఎడిటోరియల్

## బాలలకు సుప్రీమ్ రక్షణ!

భారత సర్వోన్నత న్యాయస్థానం సోమవారం చరిత్రాత్మకమైన తీర్పునిచ్చింది. మద్రాస్ హైకోర్ట్ గతంలో చేసిన తప్పును సరిదిద్దింది. బాలలపై లైంగిక అకృత్య, అశ్లీల దృశ్యాల వీడియోలను డౌన్ లోడ్ చేసినా, కలిగివున్నా, చివరకు చూసినా, సదరు అంశాలపై నిర్ణీత అధికారులకు ఫిర్యాదు చేయకున్నా కూడా పోక్సో, ఐటీ చట్టాల కింద నేరమేనని కుండబద్దలు కొట్టింది. దాదాపు 200 పేజీల తాజా తీర్పుతో బాలలపై లైంగిక అత్యాచారాలను నిరోధించేలా 'లైంగిక అకృత్యాల నుంచి బాలలకు రక్షణ' (పోక్సో) చట్టానికి పదును పెట్టింది. పసిపాపల నుంచి ఎదిగిన మైనర్ల వరకు బాలలందరి పైనా దేశంలో అంతకంతకూ అఘాయిత్యాలు పెరుగుతున్న వేళ రానున్న రోజుల్లో ఈ తీర్పు బలమైన ప్రభావం చూపనుంది. ఇంటా బయటా ప్రతిచోటా కామాంధుల బెడద పెచ్చరిల్లిన సమయంలో ఈ సుప్రీమ్ తీర్పు భారతదేశంలోని బాలబాలికలకు భారీ ఊరట, బలమైన అండ. తాజా సుప్రీమ్ కోర్ట్ ఆదేశంతో చైల్డ్ పోర్నోగ్రఫీ సమాచారాన్ని 'కలిగి ఉండడం' అనే పదం తాలూకు నిర్వచన పరిధి పెరిగింది. అలాంటి దృశ్యాలను డౌన్‌లోడ్ చేయకున్నా, పరికరంలో పదిలపరుచుకోకపోయినా… కేవలం చూసినా సరే ఇప్పుడది పోక్సోలోని సెక్షన్ 15 కింద నేరమే అవుతుంది. ఇది కేవలం సాంకేతికపరమైన అంశం కానే కాదు… తీవ్రమైన నేరం. నిజానికి, చైల్డ్ పోర్న్ దృశ్యాల తయారీ, పంపిణీయే నేరమనీ, ఎలక్ట్రానిక్ పరికరాల్లో డౌన్‌లోడ్ చేసి ప్రైవేటుగా చూసినంత మాత్రాన అది నేరం కిందకు రాదనీ ఆ మధ్య మద్రాస్ హైకోర్ట్ తీర్పునిచ్చింది. మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసి చూసిన ఓ చెన్నై కుర్రాడిపై నేర విచారణను జనవరి 11న రద్దు చేసింది. దీని వల్ల బాలల సంక్షేమంపై దుష్ప్రభావం పడుతుందని తప్పుబడుతూ వివిధ స్వచ్ఛంద సంస్థల సమాహారమైన 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ అలయన్స్' సుప్రీమ్ గడప తొక్కింది. సింగిల్ జడ్జి ఇచ్చిన సదరు తీర్పు 'ఘోరమైనది' అంటూ మార్చిలోనే సుప్రీమ్ తప్పుబట్టింది. మద్రాస్ హైకోర్ట్ తీర్పు 'అసాధారణతప్పు' అని సుప్రీమ్ తన తాజా ఆదేశంలో వ్యాఖ్యానించడం గమనార్హం. సుప్రీమ్ తన తాజా ఆదేశంతో ఆ పాత మద్రాస్ హైకోర్ట్ తీర్పును తోసిపుచ్చినట్టయింది. అదే సమయంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదం నేరాన్ని తేలిక చేస్తున్నట్టు ఉందని భావించింది. ఆ పదాన్ని పరిహరించి, దాని బదులు 'బాలలపై లైంగిక అకృత్యాలు, దాడుల సమాచారం' (సీఎస్ఈ ఏఎమ్) అనే పదాన్ని సంబంధిత చట్టాలన్నిటిలో వాడేలా పార్లమెంట్ ఆర్డినెన్స్ తీసుకురావాలని అభ్యర్థించడం విశేషం. ఇకపై న్యాయస్థానాలన్నీ తమ ఆదేశాలు, తీర్పుల్లో ఈ పదాన్నే వాడాలని కూడా సుప్రీమ్ పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్, మరో న్యాయమూర్తి జస్టిస్ పార్దీవాలాలతో కూడిన సుప్రీమ్ ధర్మాసనం ఇచ్చిన ఆదేశం, చేసిన అభ్యర్థన ఆలోచించదగినది, స్వాగతించవలసినది. గమనిస్తే, సమస్యంతా చట్టాలలోని అంశాలకు కొన్ని కోర్టులు సంకుచిత అంతరార్థాలు తీయడంతో వస్తోంది. మద్రాస్ హైకోర్ట్‌లోనూ జరిగింది అదే. తద్వారా బాలలపై సైబర్ నేరాలకు పాల్పడినవారిని శిక్షించడానికి ఉద్దేశించిన చట్టాల ప్రయోజనమే దెబ్బతింటోంది. అందుకే, ఈ విషయంలో కోర్టులు జాగరూకతతో ఉండాలని సుప్రీమ్ ఇప్పుడు చెప్పాల్సి వచ్చింది. గణాంకాలు గమనిస్తే, దేశంలో బాలలపై అకృత్యాలు అంతకంతకూ అధికమవుతున్నాయి. ఒక్క 2022లోనే వాటి సంఖ్య 8.7 శాతం పెరిగింది. అలాంటి ఘటనలు 1.68 లక్షలకు చేరినట్టు జాతీయ నేర గణాంకాల సంస్థ (ఎన్సీఆర్బీ) మాట. పసివారిపై అఘాయిత్యాలు జరిగినప్పటికీ భయం, సమాజంలో పడే కళంకం, అవగాహన లేమితో ఇంకా అనేక కేసులు వెలుగులోకి రావట్లేదు. పైగా, ఇంట్లో అయినవాళ్ళు, బడిలో ఉద్యోగులు సైతం సాగిస్తున్న ఈ అమానుషాలు పిల్లల మనసులపై జీవితాంతం ప్రభావం చూపుతున్నాయి. పెరిగి పెద్దయినా సరే వారిని ఆ చేదు అనుభవాల నుంచి మానసికంగా బయట పడనీయకుండా చేస్తున్నాయి. వీటన్నిటినీ అరికట్టడానికే 2012లోనే పోక్సో లాంటి కఠినచట్టాలు వచ్చాయి. అయినా, బాలలపై అత్యాచారాలు ఆగక పోవడం విషాదం. సదరు కేసులు పెరుగుతున్నందున ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పెట్టాలంటూ అయిదేళ్ళ క్రితమే సుప్రీమ్ ఆదేశించింది. అయితే, రెగ్యులర్ కోర్ట్‌లకే జడ్జీలు కరవైన పరిస్థితుల్లో ఇక ఈ ఫాస్ట్‌ట్రాక్‌ల కథేమిటో ప్రత్యేకించి చెప్పనక్కర లేదు. దానికి తోడు చట్టంలోని కఠిన అంశాలకు ఒక్కో హైకోర్ట్ ఒక్కో రకం అర్థం చెబుతూ, వ్యాఖ్యానం చెప్పడం పెను సమస్యయి కూర్చుంది. తాజా తీర్పుతో ఆ పరిస్థితులు కొంతవరకు మారతాయని ఆశించాలి. చట్టాన్ని అతిక్రమిస్తున్న వారికి మేలుకొలుపు. అదే సమయంలో అది అందరికీ స్పష్టమైన సందేశం ఇస్తోంది. అదేమిటంటే – బాలల భద్రత అతి ముఖ్యమైనది! వారి భద్రత కోసమే కోర్టు చట్టానికి మరింత కఠినమైన, కట్టుదిట్టమైన వ్యాఖ్యానం అందించింది. ఇక యూ ట్యూబ్ – గూగుల్ లాంటి వేదికలు, చట్టాన్ని అమలు చేసే వ్యవస్థలు, నిత్యం ఇంటర్నెట్ వాడేవారు అప్రమత్తంగా ఉండక తప్పదు. అలాంటి కంటెంట్‌ను తక్షణం తొలగించడం, పోలీసులకు ఫిర్యాదు చేయడమే మార్గం. అదే సమయంలో విద్యాలయాల్లో లైంగిక విజ్ఞానాన్ని సమగ్రంగా బోధించి, పిల్లల్లో అవగాహన కల్పించాలంటూ ప్రభుత్వానికి సుప్రీమ్ చేసిన సూచన విలువైనది. బిడియ పడకుండా తల్లితండ్రులు, గురువులు పిల్ల లకు విషయాలను వివరించడం మేలు. శారీరకంగా, సామా జికంగా, చట్టపరంగా అవగాహన పెరి గితే అకృత్యాల్ని అడ్డుకోవడం సులభమవుతుంది. ఇలాంటి కేసులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్న సంకేతం సుప్రీమ్ తాజా తీర్పు అందించడం అన్ని విధాలా ఆహ్వానించదగ్గ పరిణామం.

# వర్షాకాలం దోమల ఆదిపత్యం

- సమరానికి సిద్ధం అవుతున్న దోమలదండు
- చికిత్స కంటే దోమల నివారణ ఉత్తమం
- వ్యాధులతో కుదేలవుతున్న పేద, మధ్య తరగతి కుటుంబాలు
- దోమలపై స్పెషల్ స్టోరీ



రామసముద్రం సెప్టెంబర్ 26 రాయల్ జర్నలిజం: వర్షాకాలం వచ్చిందంటే మేమున్నామంటూ దోమలు హెచ్చరికలు జారి చేస్తుంటాయి. ఈ సీజన్ తో పాటు సీజనల్ వ్యాధులు కూడా స్వాగతం పలుకుతాయి. అందులో ముఖ్యంగా దోమల దండ యాత్ర ప్రారంభం అవుతుంది. చేతివేళ్లతో నలిపితే ఊపిరి పోయే దోమ మనిషి ఊపిరినే తీసేస్తుంది. కోడితే కొట్టుకొని పోయే చిన్న ప్రాణి అయిన దోమ మనిషి ప్రాణాన్ని గాల్లోకి కలిపేస్తుంది ఆడ, మగ, చిన్న, పెద్ద తారతమ్యం లేకుండా అందరిని వణికించడానికి దోమలు సిద్ధమవుతున్నాయి. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను పూర్తిస్థాయిలో వ్ అరికట్ట లేకపోతు న్నారు. దోమలను నియంత్రించడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుంది. అంతేకాకుండా ప్రజలకు కూడా దోమల నివారణ చర్యల్లో భాగమైతే తప్ప ఈ సమస్య తలెత్తదు. దీనికి తోడు జాగ్రత్తలు ఎన్నో తీస్తున్న ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలలో చైతన్యాన్ని కల్పించాలని ప్రజా ప్రతినిధుల నుండి అధికార గుణం వరకు చెప్పే మాటలు విఫలమై దోమలు వెక్కిరిస్తూనే ఉన్నాయి. చెట్టు అంత మనిషి ప్రాణాన్ని అమాంతం కదిలించేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో దోమల ప్రభావం ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్ధిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దోమల వలన అనారోగ్యానికి గురవుతున్న పేద మధ్యతరగతి కుటుంబాలు మంచానికి పరిమితమయ్యే పరిస్థితి దీనివల్ల పూట గడవడం కూడా. కష్టమవుతుంది. మరోవైపు వైద్య ఖర్చుల కోసం అప్పుల పాలు అవుతూ జీవితాన్ని ఏదోలానెట్టుకొస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయి



. కుటుంబాల జీవన పరిస్థితులు దిగజారే ప్రభావం ఉంది ప్రభుత్వం ముందుగానే సరైన ప్రణాళికతో దోమలను అరికట్టే సీజనల్ వ్యాధులకు అడ్డు కట్ట వేయకపోతే ఎన్నో కుటుంబాలు కుదేలయ్యే పరిస్థితి ఉంది. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వైరల్ ఫీవర్లు మొదలయ్యాయి, ఎక్కడ చూసినా ప్రజలు చిన్నారులు ఆసుపత్రులు చుట్టూ క్యూ కడుతున్నారు. వీళ్ళకు వేల డబ్బులు ఖర్చులు బరిస్తూ కాలం వెళ్లా బుచ్చుతున్నారు. దోమలు మాత్రం రోజురోజుకు విజృం భిస్తున్నాయి. అధికారులు ఈమధ్య గ్రామ పంచాయతీలలో ఫాగింగ్ కూడా చేసిన దాఖలాలు లేవు. వర్షాకాలంలో ప్రజలను పట్టి పీడించడానికి పెద్ద ఎత్తున వ్యాధులు కూడా పొంచి ఉన్నాయి. ప్రజలకు అతిముప్పుగా మారేది డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు, దోమల కారణంగా వచ్చే ఈ వ్యాధుల బారిన పడకుండా అందరూ. ముందు జాగ్రత్త చర్యలు చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అధికారులు దోమల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అవగాహన సదస్సులు నిర్వహించే ప్రయత్నాలు చేస్తే కొంతలో కొంతైనా దోమల నివారణకు దోహదపడతాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ దిశగా అధికారులు అడుగులు వేసి మారుమూల గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు సిబ్బంది పంచాయతీ రెవెన్యూ శాఖలను సమన్వయం చేసుకొని పెద్ద ఎత్తున అవగాహన సదస్సులు నిర్వహించాలని ప్రజానీకం కోరుతున్నారు.

# ఇది మంచి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

## రాజంపేట ఇన్చార్జి సుగవాసి బాలసుబ్రమణ్యం



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26: ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించిన ''ఇది మంచి ప్రభుత్వం ప్రజాదర్బార్'' కార్యక్రమాన్ని తెలుగుదేశం నాయకులు పుత్త బాబు ఆధ్వర్యంలో జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఆయనను ఘనంగా శాల్వా పూలమాలతో సత్కరించారు తదంతరం ఆయన మాట్లాడుతూ 100 రోజుల ఎన్ డి ఏ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత ఇది మంచి ప్రభుత్వమని నిరూపించుకుంటున్నారు అని ఆయన తెలిపారు . బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000 రూపాయలు వికలాంగుల పెన్షన్ 6000 రూపాయలు లక్షలాది మంది పేదలకు ఆకలి తీర్చిన అన్న క్యాంటీన్లు యువత భవిష్యత్తుకు మెగా డీఎస్సీ ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ ఆక్ట్ రద్దు వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు కొనసాగుతున్నారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు సుగవాసి తెలిపారు. ఉప్పరపల్లి గ్రామం నందు తాగునీటి సమస్య మరియు రోడ్ల సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరగా అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని సుగవాసి అన్నారు. తదంతరం పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ , తెలుగుదేశం నాయకులు పుత్త బాబు , పొట్ట శివ,లాయర్ లక్ష్మీనారాయణ, ఎద్దుల సాగర్, పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ, సీనియర్ తెలుగుదేశం నాయకులు పుత్తా రామచంద్రయ్య. రాజంపేట కార్యదర్శి అండ్లూరి నాగముని రెడ్డి, లింగంపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లు, చెంచయ్యనాయుడు, రామ్మోహన్ నాయుడు వంతాటిపల్లి సుబ్బారెడ్డి, అయ్యప్ప బజాజ్, మహబూబ్ బాషా ,జనసేన నాయకులు రామా శ్రీనివాస్ మరియు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంట ఉలువలు పంపిణీ చేసిన తెదేపా నాయకుడు మంజు తారక్




అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26: మండల పరిధిలోని వలస గ్రామ సచివాలయంలో ఖరీఫ్ 2024 సీజన్ లో దుక్కీ దున్నుకొని అలాగే బీడుగా వదిలిన భూములకు ప్రత్యామ్నాయ పంటగా ఉలువలు 80 శాతం రాయితీతో ప్రభుత్వం రైతులకు అందజేస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కనకనపల్లి మంజు తారక్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలో భాగంగా ఉలువలు కార్యక్రమం ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ ంలో సర్పంచ్ ఈరన్న, రామకృష్ణ, ఎక్స్ సర్పంచ్ చంద్రప్ప అగ్రికల్చర్ సౌజన్య పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ మనిషి జీవితంలో నిరంతర ప్రక్రియగా కొనసాగాలి




రాయల్ జర్నలిజం (నందలూరు) సెప్టెంబర్ 26: స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నేడు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి పాఠశాలలో మొక్కలు నాటి అనంతరం స్వచ్ఛభారత పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో స్వచ్ఛభారత్ ఒక భాగంగా ఉండాలని నిత్యం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యవంతులం అవుతామని అలాగే ప్రతి ఒక్కరు కూడా తల్లి పేరుతో ఒక చెట్టును నాటి సంరక్షించాలని తద్వారా వాతావరణ సమతుల్యం ఏర్పడకుండా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య గారు పాఠశాల హెడ్మాస్టర్ బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ గారు వారి జన్మదిన పురస్కరించుకొని ఇలా పక్షం రోజులు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణామమని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పే పాపయ్య బిజెపి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక కష్టాలు ఉన్న అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా వందరోజుల పాలన ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26:మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయితీ నాగవన పల్లి మంచి ప్రభుత్వం కార్యక్రమం మరియు మద్దనకుంట గ్రామంలో చెట్లు నాటే కార్యక్రమంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి సిఎంచంద్రబాబు సారథ్యంలో, కూటమి ప్రభుత్వం భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో ప్రతి ఒకటవతేది ఎన్టీఆర్భరోసా పెన్షన్ మరియు ఉద్యోగస్తులకు జీతాలు అందుతున్నాయి. సీఎం చంద్రబాబు హామీలో భాగంగా అమరాపురం మండలంలో వక్క మార్కెట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన చేయడం జరిగింది. ప్రససింగ్ యూనిట్ఏర్పాటు చింతమర్కెట్ ఏర్పాటు చేయడం జరుగును. శ్రీ సత్య సాయి నుంచి పెనుగొండ,మడకశిర,గుడిబండ, ఆమరాపురం మీదుగా హిరియురు కు నేషనల్ హైవే మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు. గత టిడిపి ప్రభుత్వ హయంలో హెచ్ వి డి ఎస్ పథకం కింద రైతు లకు ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేయడం జరిగింది వైసిపి ప్రభుత్వం లో ఒక్క ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గణేష్ ,ఎక్స్ జెడ్పిటిసి నరసింహమూర్తి, ఎక్స్ కన్వీనర్ శివ రుద్రప్ప , కార్యదర్శి జయరామప్ప, మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ విశ్వనాథ్, జయ కుమార్, మంజునాథ్,టిడిపి జనసేనా బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# చెన్నూరులో శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి దసరా శరన్న వరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు







చెన్నూరు, రాయల్ జర్నలిజం, సెప్టెంబర్, 26: మండల కేంద్రమైన చెన్నూరు బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ మత్కన్యకా పరమేశ్వరి దేవి (శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవి )దసరా శరన్నవరాత్రి ఉత్సవాల కోసం అమ్మవారి శాల ఆర్యవైశ్య మహాసభ సభ్యులు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. చెన్నూరులో అమ్మవారి శాల ఏర్పాటు చేయాలన్న సంకల్పంతో 1995 సంవత్సరంలో ఆర్యవైశ్యులు నిర్ణయిం చుకు న్నారు. బ్రాహ్మణ వీధిలో ఆలయ నిర్మాణానికి స్థల సేకరణ చేశారు. కోటి రూపాయలు పైగా ఖర్చుతో ఆలయాన్ని నిర్మించాలన్న పట్టుదలతో 13-6-2002 సంవత్సరంలో శంకుస్థాపన నిర్వహించారు. అప్పటినుంచి చెన్నూరులో ఆర్యవైశ్యులు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఒకరోజు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ నిర్వహిస్తూ ఉత్సవాలు నిర్వహించేవారు. అమ్మవారి శాల పూర్తి ఆలయం పనులు పూర్తి చేసుకొని23-5-2010 సంవత్సరంలో ఆలయాన్ని ప్రారంభించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శిల్పులు ఆలయం లోపల బయట దేవతామూర్తి బొమ్మలతో చూడముచ్చటగా ఆలయాన్ని నిర్మించారు. శ్రీ వాసవి కనకా పరమేశ్వరి దేవి ఆలయంలో అష్టలక్ష్మి శిల్పాలు. వెంకటేశ్వర స్వామి. వినాయకుడు. సుబ్రహ్మణ్య స్వామి పలు దేవతామూర్తుల శిల్పాలు ఉన్నాయి. ఆలయం లో శ్రీ చక్రం ఉంది. గత 15 సంవత్సరా లుగా అమ్మవారి శాలలో ప్రతి సంవత్సరం పది రోజులు పాటు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆర్యవైశ్య మహాసభ కమిటీ సభ్యులు నిర్వహిస్తు న్నారు. అలాగే ప్రతి సంవత్సరం అమ్మవారి జయంతి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించడం అన్వాయితీగా వస్తున్నది. అక్టోబర్ మూడవ తేదీ నుంచి ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.

# అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయండి

## తంబళ్ళపల్లె నియోజకవర్గ నూతన కమిటీ ఎన్నిక



రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26 ములకలచెరువు: అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తంబళ్ళపల్లె నియోజకవర్గ సమావేశం ములకలచెరువులోని జూనియర్ కళాశాల నందు సమావేశం గాంధీ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా కోశాధికారి వినయ్ హాజరయ్యారు, తదనంతరం వారు మాట్లాడుతూ రాజంపేటలో 28, 29 తేదీలలోజరిగే అన్నమయ్య జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని సమరశీల విద్యార్థి ఉద్యమాల రథసారధి భారతదేశ విద్యార్థి లోకానికి స్ఫూర్తిని చైతన్యాన్ని కలిగించి సంఘటిత శక్తిగా ముందుకు నడిపించే శోధక శక్తి అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ బ్రిటిష్ పరాయి పాలకుల బానిస చరనుంచి మాతృభూమి విముక్తికై వీరోచిత స్వాతంత్రోద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం జన్మ హక్కు అని చాటిందని భారత దేశ విద్యార్థి లోకాన్ని ఏకం చేసి 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నో నగరంలోని బెనారస్ విశ్వవిద్యాలయంలో పుట్టి పెరిగి అశేష త్యాగాలు చేసి సుదీర్ఘ చరిత్ర కలిగి 89 సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి సంఘం అని రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాలలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించాలని అలాగే మార్కెట్ ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని సొంత భవనాలను నిర్మించాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పున:ప్రారంభించాలని వారు అన్నారు. ఈ సమావేశంలో విద్యారంగ సమస్యల పైన భవిష్యత్తు ఉద్యమ ప్రణాళికను రూపొందించుకోవడానికి 15 మందితో నూతన కమిటీ కార్యవర్గం ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా గాంధీ,గణేష్, ఉపాధ్యక్షులుగా మహేష్ ,శ్రీనివాస్, రూపేష్,చందు,సహాయ కార్యదర్శులుగా కార్తీక్,కాజా, విష్ణు, పురుషోత్తం,కోశాధికారిగా శివ,కార్యవర్గ సభ్యులుగా ఉమేష్, చంద్రశేఖర్, మన్సూర్ ఖాన్,మహమ్మద్.

# 100 రోజుల పాలనకు ప్రజలు పెట్టిన పేరు "ఇది మంచి ప్రభుత్వం

రాయల్ జర్నలిజం ,పిట్టలవానిపాలెం,సెప్టెంబర్ 26 :బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని గడపగడపకు తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ లను అంటించి కరపత్రాలను పంపిణీ చేసి 100 రోజుల ప్రభుత్వం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా శాసనసభ్యులు నరేంద్ర వర్మ మాట్లాడుతూ..రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ప్రజల అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. 40 సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసుకు వెళుతున్నారు. సీఎం చంద్రబాబు పది రోజులు విజయవాడలో బస్ లోనే ఉండి వరద బాధితులకు సత్వర సహాయ చర్యలు చేపట్టి రెట్టింపు సహాయాన్ని అందించారని తెలిపారు. బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటిన్ ను పునః నిర్మాణం చేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు దేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు రాష్ట్రాన్ని సంక్షేమాన్ని



అందిస్తూ సంక్షోభాన్ని ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని పునర్నిర్మాణం పనులు చేపడుతున్నారు అని అన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని సంకల్పం ఉంది కాబట్టి అధికారంలో రాకముందు మూడు వేలు అధికారంలోకి రాగానే 4000 ఇస్తానన్న పెన్షన్ మొత్తం కలిపి అధికారంలోకి రాగానే 7000 అందించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానిదని అన్నారు. పెన్షన్లు ఇవ్వటానికి ఒకటో తారీకు ఆదివారం వస్తే ప్రజలందరూ ఇబ్బంది పడకుండా 31వ తారీకు పెన్షన్లు ఇచ్చిన ఘనత కూడా మన మంచి ప్రభుత్వానిదేనని అన్నారు. పరిశ్రమలు తీసుకురాబోతున్నాం నూటికి నూరు శాతం 20 లక్షల మంది యువతకి ఉద్యోగాలు ఇస్తామన్నారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం కంపెనీలను ఆహ్వానిస్తుంది కంపెనీలకి సహకరిస్తుంది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లానికి చంద్రబాబు నాయుడు గారు శ్రమిస్తున్నారని అన్నారు. గత 5 ఏళ్లలో వీధి దీపాలు, రోడ్లు గురించి పట్టించుకోలేదని ప్రజలు వాపోయారు. సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది మహనీయుడు అన్న ఎన్టీఆర్ అని అన్నారు. దీపావళి నుంచి మహిళలకు ఉచిత గ్యాస్ సిలెండర్ పథకాన్ని అమలు చేయనున్నట్లు చెప్పారు. చందోలు నుండి పొన్నూరు వెల్లె రోడ్డు గత ప్రభుత్వం లో నిధులు ఇవ్వకుండా ఆపేశారు త్వరలో ఆ రోడ్డును వేయుస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రవీందర్, తాసిల్దార్ మెహర్ కుమార్ , డి.యల్.డి.ఓ సువార్తమ్మ, ఎంపిడిఓ శేషమాంబ, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ భాగ్యరాజు, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ,మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు అప్జల్,గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్ నాయకులు, అధికారులు ,ప్రజలు పాల్గొన్నారు.



# ఇళ్ల నిర్మాణాలలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



రాయల్ జర్నలిజం, రాయచోటి, సెప్టెంబర్ 26:గురువారం రాయచోటి కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని మండలాల ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, డి ఆర్ డి ఏ, నీటిపారుదల, జి ఎస్ డబ్ల్యూ ఎస్, తదితర శాఖల జిల్లా అధికారులతో మరియు హౌసింగ్ ఏ ఈ లతో ఎన్టీఆర్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాల పురోగతిపై జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.... సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, మరియు మండల ప్రత్యేక అధికారులు అన్ని మండలాలు జరుగుతున్న ఇండ్ల నిర్మాణ ప్రక్రియపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించి పురోగతిని తీసుకురావాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ ఇళ్ల నిర్మాణాల ప్రక్రియలో ఈ సంవత్సరం డిసెంబర్ 31 నాటికి నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి అధికారులు అందరూ సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఎంపీడీవోలు ఈ పథకంపై ప్రత్యేక శ్రద్ధ చూపి, మంచి పురోగతి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 28న జరగబోయే "మన ఇల్లు - మన గౌరవం" కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పెద్ద లేఅవుట్ లకు కేటాయించిన ప్రత్యేక అధికారులు మరియు హౌసింగ్ శాఖ అధికారులు లబ్ధిదారులందరికీ అవగాహన కల్పించి ఇల్లు కట్టుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో రాజంపేట సబ్ కలెక్టర్ నైదియా దేవి, హౌసింగ్ శాఖ పిడి శివయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



లక్కిరెడ్డిపల్లె రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26:-పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి గారు పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లి మండలంలోని అనంతపురం గ్రామం నందు ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన శుభ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గతంలో ఎవరు చేయని విధంగా కేవలం 100 రోజుల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తోందన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా కేవలం వంద రోజుల కాలంలోనే ప్రజల సమస్యలు సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రభుత్వం ప్రజల మన్ననలు పొందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో సాధించిన విజయాలు, ప్రగతిని రాష్ట్ర ప్రజలకు తెలియజేసేందుకు ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. గతంలో ఉద్యోగాలు లేక ఎంతో మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఉన్నాయని నేడు ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16,437 టీచర్ పోస్టులు భర్తీ చేసి నిరుద్యోగ సమస్యను నివారించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద వివిధ కేటగిరీలకు చెందిన పెన్షన్ లు లబ్ధిదారులందరికీ ఇంటి వద్దనే ప్రతినెల 1వ తేదీన 100% పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్ లు ఒకేసారి వేయి రూపాయలు పెంచి 4000 ఇవ్వడం జరిగిందన్నారు. మొదటి నెల ఒక్కొక్కరికి 7000 చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఒకే రోజు 4.408 కోట్ల రూపాయలు పంపిణీ చేసి దేశంలోనే తిరుగులేని సంక్షేమ చరిత్రగా నిలిచిందన్నారు. ప్రతినెల ఒకటవ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం అన్నదాతలను ఆదుకోవడం వంటి కార్యక్రమాలు చేపడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజలు ఎవరు ఆకలితో పస్తులు ఉండకూడదనే ముఖ్య ఉద్దేశంతో తిరిగి అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. దీంతో ప్రతి పేదవాడు మూడు పూటలా భోజనం చేసి సుఖ సంతోషాలతో జీవిస్తారన్నారు. అన్న క్యాంటీన్ల ద్వారా రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు అనేటివి ఉండవన్నారు. తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో రూ. 5కే ఉదయం ఇడ్లీ/పూరి/ఉప్మా/ పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి అందిస్తారుఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె మండలంలోని ప్రజలందరూ తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేశారు. ఈ సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎన్నార్సు చేస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజలు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పదవిపై షర్మిల ఆసక్తికర వ్యాఖ్యలు



అమరావతి: విజయవాడలో జరిగిన ఏపీసీసీ కార్యవర్గ సమావేశంలో పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. తన పొలిటికల్ జర్నీ నుంచి మొదలుపెట్టి ఇప్పటివరకూ తీసుకున్న నిర్ణయాలు, వాటి అమలు, అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ టార్గెట్, రాహుల్ గాంధీని ప్రధానిగా చేసేందుకు చేయాల్సిన ప్రయత్నాలు ఇలా ప్రతీ అంశంపై క్యాడర్ కు క్లారిటీ ఇచ్చారు. ఇందుకు అనుగుణంగా పనిచేయాలని వారికి దిశానిర్దేశం చేశారు. తాను రాజకీయాల్లో అడుగు పెడతానని ఏ రోజు అనుకోలేదని షర్మిల తెలిపారు. కానీ పరిస్థితులు ఈ రోజుకి తీసుకొచ్చాయన్నారు. గతంలో తన తండ్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో రెడ్డి కాంగ్రెస్ ను విలీనం చేశాడని, ?ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి ముఖ్యమంత్రి అయ్యాడని గుర్తుచేసుకున్నారు. తాను వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేశాన న్నారు. విలీనం సమయంలో తాను రాజ్యసభ తీసుకొని ఉండొచ్చని, లేదా ఇంకా ఏమైనా పదవి తీసుకొని ఉండొచ్చని కానీ తనకు తెలంగాణలో ఆ అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ను అధికారంలో తేవడానికి తెలంగాణలో తమ పోరాటం అప్పుడు కీలకమని, ఆంధ్ర రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావాల్సి ఉందని షర్మిల తెలిపారు. తన అవసరం ఇక్కడే ఉందని తెలిపారు. అందుకే పార్టీ ఇచ్చిన భాధ్యతలు చేపట్టినట్లు వివరించారు. రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాలని, వైఎస్ఆర్ కోరిక ఇదేనని గుర్తుచేశారు. తనకు సీఎం కావాలన్న కోరిక లేదని షర్మిల తెలిపారు. తన కోరిక కన్నా రాహుల్ ప్రధాని అవ్వాలనేది తన లక్ష్యమన్నారు. రాహుల్ ప్రధాని అయితేనే మనకు ప్రత్యేక హోదా వస్తుందని తెలిపారు. విభజన హామీలు అన్ని నెరవేరతాయన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కాంగ్రెస్ అట్టడుగున ఉందని, తమ ముందు పెద్ద కొండ ఉందని షర్మిల నేతలకు గుర్తుచేశారు. ఒక్కొక్క అడుగు వేస్తే కొండ పెద్ద లెక్క కాదన్నారు. కొండనే కాదు శిఖరాన్ని ఎక్కవచ్చన్నారు. ఏ నాయకుడు అయినా ఒక్కొక్క అడుగు వేస్తే లక్ష్యాన్ని సాధిస్తాడన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి నేత పని చేయాల్సిన అవసరం ఉందని, వచ్చే ఐదేళ్లలో ఎన్నో అద్భుతాలు చేయొచ్చని తెలిపారు. తమ ముందు రెండు లక్ష్యాలు ఉన్నాయని, ఒకటి పార్టీ బలోపేతం, రెండోది రాజకీయంగా నిలబడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం తామేనని, బాబు,జగన్,పవన్ బీజేపీ కి గులాం గిరీ చేస్తున్నారని షర్మిల తెలిపారు.

# స్వచ్ఛభారత్ మనిషి జీవితంలో నిరంతర ప్రక్రియగా కొనసాగాలి

## పోతు గుంట రమేష్ నాయుడు

రాయల్ జర్నలిజం (నందలూరు) సెప్టెంబర్ 26: స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా నేడు నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని నాగిరెడ్డిపల్లి పాఠశాలలో మొక్కలు నాటి అనంతరం స్వచ్ఛభారత పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మనిషి జీవితంలో స్వచ్ఛభారత్ ఒక భాగంగా ఉండాలని నిత్యం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే మనం ఆరోగ్యవంతులం అవుతామని అలాగే ప్రతి ఒక్కరు కూడా తల్లి పేరుతో ఒక చెట్టును నాటి సంరక్షించాలని తద్వారా వాతావరణ సమతుల్యం ఏర్పడకుండా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య గారు పాఠశాల హెడ్మాస్టర్ బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతురాజు మస్తానయ్య మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన నాయకుడు నరేంద్ర మోడీ గారు వారి జన్మదిన పురస్కరించుకొని ఇలా పక్షం రోజులు ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం మంచి పరిణామమని వారన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పే పాపయ్య బిజెపి పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రామసముద్రం ఎంపిడిఓ గా భానుప్రసాద్ బాధ్యతల స్వీకరణ



రామసముద్రం. సెప్టెంబర్ 26 రాయల్ జర్నలిజం: రామసముద్రం మండల ఎంపిడిఓ భానుప్రసాద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇతను ఇంతవరకు మదనపల్లె ఎంపిడిఓ గా ఉంటూ రామసముద్రం మండలం లో ఇంచార్జ్ ఎంపిడిఓ గా బాధ్యతలు నిర్వర్తిస్తు ఉండేవారు. కాగా గురువారం మదనపల్లె నుండి రామసముద్రం కు బదిలీ అయ్యి ఎంపిడిఓ గా బాధ్యతలు చేపట్టారు.

# ముమ్మరంగా వాహనాలు తనిఖీ లు నిర్వహించిన ఎస్సై



రామసముద్రం. సెప్టెంబర్ 26 రాయల్ జర్నలిజం: మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద గురువారం సాయంత్రం ఎస్ఐ సి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో ముమ్మరంగా వాహనాలు తనిఖీ చేపట్టారు. ద్విచక్ర వాహనాలు, ఆటోలు తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, బండి రికార్డు లేని వాహనాదారులకు జరిమానా విధించారు. ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా బండి రికార్డులు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ సభ్యుని మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించిన తెదేపా నేతలు



సిద్ధవటం రాయల్ జర్నలిజం సెప్టెంబర్26: సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగభూషణం అనారోగ్యాల కారణవల్ల మృతి చెందిన విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ దారపునేని దశరథ నాయుడు ముస్లిం మైనారిటీ నేత డాక్టర్ వీరభద్రుడు గురువారం మృతి చెందిన నాగభూషణం పార్థివ దేహానికి శ్రద్ధాంజలి ఘటించారు ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కృషి కోసం నిరంతరం కష్టపడిన వ్యక్తి మాజీ ఎంపీటీసీ సభ్యులు నాగభూషణం చనిపోవడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన తెలుగుదేశం పార్టీలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు డాక్టర్ ఖలీల్ భాషా మంత్రిగా ఉన్నప్పుడు ప్రజల కోసం నిరంతరం కష్టపడుతూ ప్రజా సమస్యలు ఎన్నో నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కుతుందని వారి కుటుంబానికి మనోధైర్యం భగవంతుడు ఇవ్వాలని ఆయన అన్నారు

# దళిత నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి జిబి శివకుమార్



అమరాపురం రాయల్ జర్నలిజం సెప్టెంబర్ 26: శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలంలోని బైరేపల్లి గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, దళిత నాయకుడు బైలప్ప తల్లి గత ఐదు రోజుల క్రితం మృతి చెందడంతో గురువారం వైకుంఠ సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ సీనియర్ నాయకులు గుడిబండ మాజీ జడ్పీటీసీ సభ్యులు జి బి శివకుమార్ తోటి వైకాపా నాయకులతో కలిసి మృతుని కుటుంబానికి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుడిబండ సర్పంచ్ జి బి కరుణాకర్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్, సీనియర్ దళిత నాయకుడు బి హెచ్ రాయుడు, మండలపల్లి సర్పంచ్ అశ్వత్, ఎంపీటీసీ మెంబెర్ రామచంద్ర,స్థానిక వైసీపీ నాయకులు కరేగౌడ్, సన్నీరప్ప,రంగప్ప తదితరులు గురువారం బైలప్ప కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు.

# 10 స"రాల తర్వాత అప్రమత్తమైన పోలీస్ వారు



రాయల్ జర్నలిజం, రామాపురం, సెప్టెంబర్ 26:-రామాపురంలో ఎంఈఓ ఆఫీస్ దగ్గర ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలాన్ని శుభ్రం చేస్తున్న రామాపురం ఎస్ఐ సుధాకర్ రెడ్డి వివరాల్లోకి వెళితే నలుగుట్టపల్లి గ్రామం పాత రామాపురం నందు 593 సర్వే నంబర్లో కొంత భూభాగాన్ని అప్పటి ప్రభుత్వం పోలీస్ క్వార్టర్స్ అవసర నిమిత్తం భూమిని కేటాయించింది. స్థానిక రాజకీయ ప్రాబల్యం ఉన్న కొంతమంది వ్యక్తులు అనగా పక్క (594)సర్వే నెంబర్లు యజమానులు కొంతమంది వారు సర్వే నెంబర్ను రిజిస్టర్ చేసి భూమి మాత్రం పోలీస్ క్వార్టర్స్ సంబంధించిన భూమిని చూపించడంతో అసలు సమస్య మొదలైంది. అక్కడ ఎవరైతే కొనుగోలుదారులు నిర్మాణంలో భాగంగా ఇంటి నిర్మాణం కోసం పనులు ప్రారంభించగా స్థానిక పోలీస్ వారు 10 సంవత్సరాల నుంచి అడ్డుకుంటున్నారు. ఈ విషయంపై ఉమ్మడి కడప జిల్లా ఎస్పీ గారు పులివెందుల డిఎస్పి గారికి ఆదేశించడంతో (2017సం )అప్పట్లో ఈ స్థలాన్ని సందర్శించి ఇక్కడ పోలీస్ క్వార్టర్ స్థలంలో బోర్డు నాటించి ఎవరు ఇందులోకి ప్రవేశించడానికి వీలులేదని హెచ్చరించి... అప్పటి అర్జీదారులకు ఈ స్థలం విషయంపై భూ సమస్య ఉన్నందున స్థానిక కోర్టును సంప్రదించాలని వారికి తెలియజేశారు. అప్పటినుంచి స్థానికులు కొంతమంది కోర్టును సంప్రదించి 2017 నుంచి అమ్మిన వారిపై కేసు కోర్టులో నడుస్తున్నది. ప్రభుత్వాలు మారిన క్రమంలో ... ప్రస్తుతం పోలీసు వ్యవస్థలోని అధికారులకు సంబంధిత విషయం తెలియకపోవడంతో స్థానిక యజమానులు కోర్టు ఆర్డర్లను....కోర్టులను... లెక్కచేయకుండా మళ్లీ ఆక్రమణలు మొదలయ్యాయని గతంలో పనిచేసిన ఎస్సై ప్రసాద్ రెడ్డి రియల్ ఎస్టేట్ దారులకు సపోర్టుగా చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత అన్నమయ్య జిల్లా ఎస్పీ గారు ఈ విషయంపై డి.ఎస్.పి గారికి ఆక్రమణలను తొలగించాలని ఆదేశించడంతో కదలిక మొదలైందని.... ఇప్పటికైనా మోసపోయిన లబ్ధిదారులకు న్యాయం చేసి భూమాఫీదారులు మరియు ఇందుకు సహకరించిన రెవిన్యూ వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలిపారు. ఇదే సర్వే నెంబర్లు కొంత భూభాగాన్ని ప్రభుత్వ రంగ సంస్థలైన BSNL కు కేటాయించగా సదరు భూమి మొత్తం ఆక్రముకు గురైనట్టు BSNL అధికారులు స్థానిక %వీ=ా% ను కలిసి (మార్చి-2024)గతంలో కంప్లైంట్ ఇచ్చినట్టు సమాచారం. ఇదే పోలీసు క్వార్టర్స్ స్థలం పక్కనే ఉన్నటువంటి %వీజూ% ఆఫీసు స్థలాన్ని కూడా కబ్జారాయుళు ఆక్రమించినట్టు రాజకీయ ఒత్తిళ్లతో మౌనంగా ఉంటున్న ఎంఈఓ గారు. దీనంతటికీ స్థానిక రెవిన్యూ వారి సహకారం బలంగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# 5 రాష్ట్రాల్లో షిప్ బిల్డింగ్ క్లస్టర్స్.. లిస్ట్‌లో ఏపీ

న్యూఢిల్లీ: షిప్ బిల్డింగ్, షిప్ రిపేర్ క్లస్టర్లను అయిదు రాష్ట్రాల్లో ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ బుధవారం తెలిపారు.నౌకా నిర్మాణం, నౌకల మరమ్మత్తు వ్యూహాత్మక ప్రాముఖ్యతను గుర్తిస్తూ గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, ఒడిశాలో క్లస్టర్లను అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడించారు.మూడవసారి ఎన్‌డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజులలో తన మంత్రిత్వ శాఖ సాధించిన ప్రధాన విజయాలను ఈ సందర్భంగా సోనోవాల్ వివరించారు. రాబోయే ఐదేళ్లలో కంటైనర్ హ్యాండ్లింగ్ 40 మిలియన్ టీఈయూలకు (ట్వెంటీ ఫుట్ ఈక్వలెంట్ యూనిట్) చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్టు చెప్పారు. తద్వారా దేశవ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందన్నారు.

# రథం ఘటనలో హెడ్‌కానిస్టేబుల్ పాత్రపై విచారణ జరపాలి: ఎమ్మెల్యే



రాయదుర్గం: కణేకల్లు మండలం హనకనహాళ్‌లో శ్రీరాముడి రథం దహనం కేసులో హెడ్‌కానిస్టేబుల్ రఘునాథరెడ్డి పాత్రపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్పీ జగదీశ్‌ను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు.బుధవారం ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాముడి రథం దహనం కేసులో బోడిమల్ల ఈశ్వరరెడ్డికి సమీప బంధువు హెడ్‌కానిస్టేబుల్ రఘునాథరెడ్డి పాత్ర ఖచ్చితంగా ఉందని తనకు, గ్రామస్థులకు అనుమానం ఉందన్నారు. రథానికి నిప్పుపెట్టడం ఒక వ్యక్తితో కాదని, ఇంకా నలుగురు ఉంటారనే అనుమానాలు గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారని, ఆ కోణంలో దర్యాప్తు చేపట్టాలన్నారు. హెడ్‌కానిస్టేబుల్ రఘునాథరెడ్డి మంగళవారం ఎందుకు వచ్చారో విచారణ జరిపించాలన్నారు. రఘునాథరెడ్డి కణేకల్లులో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేసే సమయంలో వైకాపా నాయకులకు కొమ్ము కాసి, తెదేపా నాయకులపై అనేక తప్పుడు కేసులు పెట్టి వేధించాడన్నారు. ఒక వాలంటీర్ పాత్రపై అనుమానాలను గ్రామస్థులు వ్యక్తం చేస్తున్నారన్నారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# భరోసాతో.. దసరా పండగేనా..!



అడవిదేవులపల్లి: తమ ప్రభుత్వ హయాంలో భారాస రైతులకు ఖరీఫ్, రబీ సీజన్లలో పంట సాయం కోసం రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టింది.కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని రైతు భరోసాగా మార్పు చేసింది. ఈ పథకం కింద ఆర్థిక సాయం జులైలోనే అందించాల్సి ఉండగా.. పలు కారణాల వల్ల తాత్సారం చేస్తూ వచ్చింది.ఆగస్టు 15 నుంచి రుణమాఫీ మూడు విడతలుగా చేసినా.. ఇంకా చాలా మంది రైతులకు సొమ్ము అందలేదు. మాఫీ అయిన వారికి సైతం చాలా వరకు ఇంకా బ్యాంకుల చుట్టూ తిరిగినా రుణాలు ఇవ్వలేదని రైతులు చెబుతున్నారు. ఈ క్రమంలో అక్టోబరులో రైతుభరోసా ఇవ్వనున్నామని ప్రభుత్వ పెద్దలు అంటుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఖరీఫ్ సీజన్ పంట కాలం మరో 15 రోజుల్లో ముగియనుంది. పంట మొదట్లో ఇవ్వాల్సిన ఆర్థిక సాయం కనీసం చివర్లోనైనా ఇస్తే బాగుండని ఉమ్మడి జిల్లాలోని 23.73 లక్షల మంది రైతుల ఎదురుచూస్తున్నారు.

**పెరుగుతుందన్న ఆశ**

అధికారంలోకి వస్తే ఎకరాకు రూ.15వేల రైతుభరోసా ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఎన్నికల సమయంలో గత ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వడానికి నిధులు సిద్ధం చేయగా ఎన్నికల సంఘం నిలిపివేసింది. ఇక అప్పటి నుంచి రైతు భరోసా రైతులకు అందలేదు.తాజా ప్రభుత్వం దసరాకు భరోసా ఇస్తామంటోంది. ప్రస్తుతం మరో నెల రోజుల్లో రబీ సీజన్ కూడా మొదలవుతోంది. రెండు పంటలవి కలిపి ఎకరాకు రూ.15వేలు జమ చేస్తుందా లేక ఖరీఫ్‌వి మాత్రమే జమ చేస్తుందా అన్నదానిపై స్పష్టత లేదు.

**మార్గదర్శకాలపై ఆందోళన**

ఇక ప్రభుత్వం రైతు భరోసా నిధుల జమకు సంబంధించిన మార్గదర్శకాలు ఏ విధంగా ఉండబోతున్నాయనే దానిపై రైతులు ఆందోళనలో ఉన్నారు. ముఖ్యంగా సన్నకారు రైతులకు ఎలాంటి ఢోకా లేకున్నా పెద్దకారు రైతుల్లో మాత్రం ఆందోళన ఉంది. కటాఫ్ ఎన్ని ఎకరాలు ఉండబోతుందో అన్న సందేహాలున్నాయి.ప్రభుత్వం పదెకరాల్లోపు ఉన్న రైతులకు మాత్రమే ఇస్తే మిగతా వారికి రైతు భరోసా దూరం కానుంది. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తున్నవారికి కూడా రైతు భరోపా కోత పెట్టాలన్న యోచనతో ప్రభుత్వం ఉందని రైతులు భావిస్తున్నారు. ఇలాంటి వాటన్నిటికీ నెలాఖరులోపు స్పష్టత వచ్చే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు.

# చైనాలో రహస్య డ్రోన్ ప్రాజెక్టు మొదలుపెట్టిన రష్యా



న్యూఢిల్లీ : యుద్ధంలో మునిగితేలుతున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రెయిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి.ఈవిషయాన్ని ఆంగ్ల వార్తా సంస్థ రాయిటార్స్ వెల్లడించింది.రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఈఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా-3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త డ్రోన్లను ఉత్పత్తి చేస్తామని కూపోల్ సంస్థ రష్యా రక్షణశాఖకు వెల్లడించింది. ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించనున్నారు.చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది. డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీనిపై స్పందిస్తూ డ్రోన్ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది.జీ3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50 కిలోల వార్‌హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న ఐదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జీ1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జీ3 మోడల్‌ను తయారు చేసినట్లు భావిస్తున్నారు.అంతేకాదు.. కూపోల్, టీఎస్‌కే వెక్టార్, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా-చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటుచేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజియాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.

# అమెరికాలో మరో హిందూ ఆలయంపై దాడి..



న్యూఢిల్లీ : అమెరికాలోని ఓ ఆలయం గోడలపై కొందరు వ్యక్తులు విద్వేషపూరిత రాతలు రాయడంతో తీవ్ర దుమారం రేపుతుంది. కాలిఫోర్నియాలోని శాక్రమెంటోలో గల బాప్స్ శ్రీ స్వామినారాయణ మందిరంపై ఈ ఘటనకు పాల్పడ్డారు.అభ్యంతరకర వ్యాఖ్యలు రాశారని ఆలయ అధికారులు చెప్పుకొచ్చారు. అలాగే, అక్కడికి వెళ్లే నీటి పైపుల్ని సైతం సదరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఆరోపించారు. శాంతి కోసం ప్రార్థనలతో ఇలాంటి విద్వేషాన్ని ఎదుర్కొంటామని చెప్పారు. ఇదిలాఉండగా.. గత 10 రోజుల వ్యవధిలో ఈ తరహా ఘటన చోటు చేసుకోవడం ఇది రెండోది. దీనికి ముందు న్యూయార్క్‌లోని బాప్స్ మందిరం దగ్గర దుండగులు ఇలాగే దాడికి దిగారు.ఇక, దీనిపై తాము దర్యాప్తు చేస్తున్నామని శాక్రమెంటో పోలీసులు చెప్పుకొచ్చారు. ఈ సంఘటన నేపథ్యంలో హిందూ వర్గానికి చెందిన ప్రజలు ఆలయం దగ్గరకు చేరుకొని.. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. శాంతి, ఐక్యత కోసం తాము ప్రార్థించినట్లు తెలిపారు. శాక్రమెంటో కౌంటీకి ప్రాతినిధ్యం వహిస్తోన్న హిందూ అమెరికన్ చట్ట సభ్యుడు అమిబెరా.. ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. ఇక్కడ.. మత విద్వేషానికి తావులేదని అన్నారు. మరో కాంగ్రెస్ సభ్యుడు, ఇండియన్ అమెరికన్ రో ఖన్నా మాట్లాడుతూ.. ఇలాంటి చర్యలు నైతికంగా తప్పని తెలిపారు.

# బతుకమ్మ పండక్కి.. ఈసారి చీరలు కాదు.. కొత్త కానుక?

హైదరాబాద్ : బతుకమ్మ పండగ గురించి తెలుగు ప్రజలకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణ ప్రజల జీవనాడి బతుకమ్మ. అందుకే ఈ ఆట కొన్ని కోట్ల మంది ప్రజలు ఈ పండగని కన్నుల పండుగగా జరుపుకుంటారు.ఇక ఆ పండుగనాడు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కానుకలు తెలంగాణ మహిళా మణులకు సమర్పిస్తుంది. ఇది ప్రతి సంవత్సరం ఒక సాంప్రదాయంగా వస్తోంది. గడిచిన 10 ఏళ్లలో కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ కానుకగా అందమైన చీరలను సమర్పించుకుంది. అయితే ఈసారి ప్రభుత్వాన్ని చేపట్టిన సీఎం రేవంత్.. బతుకమ్మ కానుకని మార్చబోతున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం.రాబోతున్న రెండు మూడు రోజుల్లో ఈ విషయం పైన కాంగ్రెస్ ప్రభుత్వం ఓ ప్రకటన చేయనుంది. అయితే ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు... చీరలు స్థానంలో ప్రతి మహిళ అకౌంట్ లోని 500 రూపాయలు చొప్పున జమ చేయబోతున్నట్లు సమాచారం. ఆ సంఖ్య పెంచబోతున్నట్టు కూడా గుసగుసలు వినబడుతున్నాయి. అయితే డబ్బులు ఇవ్వడం వెనకాల సీఎం రేవంత్ ప్రణాళిక చాలా అర్థవంతమైనది అని చెప్పుకోవచ్చు. ఎందుకనగా, గత ప్రభుత్వం బతుకమ్మ పండగకి చీరలు పంపిణీ చేసి అభాసు పాలయ్యింది. విషయం ఏమిటంటే? చీరలు కానుకగా ఇస్తామని పీలికలు పంపిణీ చేశారు.. అని తెలంగాణ మహిళ ఆడపడుచుల చేతనే కెసిఆర్ ప్రభుత్వం నానా తిట్లు తిన్నది. కెసిఆర్ ప్రభుత్వం దిగిపోవడంలో ఈ విషయం కూడా కీలక పాత్ర పోషించిందని చెప్పుకోవాలి. అది గ్రహించిన తాజా సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మ కానుకలో మార్పులు, చేర్పులు చేయడం జరిగింది. అయితే తాజాగా 500 రూపాయల విషయంలో కూడా వివాదం చెలరేగుతున్నట్టు తెలుస్తోంది. తెలంగాణ మహిళా మణులు... చీర కొనుక్కోవడం కోసం నాకు 500 రూపాయలు చాలదని, వెయ్యి రూపాయలు కావాలని అడుగుతున్నట్టు తెలంగాణలో గుసగుసలు వినబడుతున్నాయి. మరి సీఎం రేవంత్ రెడ్డి తమ ఆడంగుల గొంతెమ్మ కోర్కెలు తీరుస్తాడో లేదో చూడాలి మరి!

# కేంద్రం గ్రీన్ సిగ్నల్.. కొప్పర్తి నుంచి బెజవాడకు ఎంఎస్‌ఎంఈ..!



అమరావతి : కరువుతో అల్లాడుతోంది రాయలసీమ. కరువు సీమలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కోసం కడపకు కూత వేటు దూరంలోని కొప్పర్తిలో పారిశ్రామిక వాడను ఏర్పాటు చేశాయి గత ప్రభుత్వాలు.భారీ పరిశ్రమలు వస్తాయి నిరుద్యోగ సమస్య తీరుతుంది అని ఆశల పల్లకిలో ఊరేగుతున్న నిరుద్యోగ యువతకు ఎన్డీఏ ప్రభుత్వం చేదువార్త అందించింది. కేంద్ర ప్రభుత్వం సహకారంతో ఏర్పాటు కానున్న ఎంఎస్ఎంఈ పరిశ్రమను విజయవాడలో ఏర్పాటు చేసేలా కేంద్రానికి ప్రభుత్వం నివేదికలు పంపిందట.. రాష్ట్ర రాజధాని అమరావతిలో దాదాపు 250 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ కంటెస్టింగ్ ఫెసిలిటీ ఏర్పాటుకు కేంద్రం కూడా ఆమోదం తెలిపిందట. రాజధాని ప్రాంతంలోని 20 ఎకరాల భూమిని సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖకు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందట. ప్రపంచ బ్యాంకు ఆధ్వర్యంలో విశాఖలో ఏర్పాటుచేసిన తొలి ఎంఎస్ఎంఈ టెక్నాలజీ ఇప్పటికే అక్కడ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇదే తరహాలో గుంటూరు జిల్లాలో మరో సెంటర్ ఏర్పాటు చేయాలని నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది అట.కడప నగరానికి అతి సమీపంలోని కొప్పర్తిలో 6914 ఎకరాలతో ఇండస్ట్రియల్ క్యారిడార్ ను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఇక్కడ మధ్య చిన్న తరహా కంపెనీలతో కలిపి దాదాపు 30 కంపెనీలు తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్ కు రోడ్డు, విమాన, రైల్వే సౌకర్యాలు అతి సమీపంలో ఉండడంతో పరిశ్రమల ఏర్పాటు జరిగితే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని గత ప్రభుత్వాలు ఆలోచించాయట. అందులో భాగంగా వైసిపి ప్రభుత్వం కొప్పర్తి ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో ఎం ఎస్ ఎం ఈ పరిశ్రమ ఏర్పాటు చేయాలని కేంద్రానికి నివేదికలు పంపిందట.. గత సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పరిశ్రమను కడప నుంచి విజయవాడకు తరలిస్తున్నారట. ఎం ఎస్ ఎం ఈ టెక్నాలజీ సెంటర్ ద్వారా యువతకు ప్రపంచస్థాయి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ తో పాటు వివిధ ఇంజనీరింగ్ టెక్నాలజీ కోర్సులు డిప్లమా,, పోస్ట్ డిప్లమా, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా ప్రోగ్రాములు అందిస్తారు. ఇటువంటి అత్యాధునిక టెక్నాలజీ కలిగిన సమస్త కడప కొప్పర్తి పారిశ్రామిక వాడ నుంచి విజయవాడకు తరలించడంపై నిరుద్యోగులు పెదవి విరుస్తున్నారు. అసలే కరువుతో అల్లాడుతున్న రాయలసీమలో భారీ పరిశ్రమల లేక ఉద్యోగాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న యువతకు ఇది చేదు వార్త అని రాజకీయ పార్టీలు సైతం దుమ్మెత్తి పోస్తున్నాయట. ఇకనైనా కూటమి ప్రభుత్వం భారీ పరిశ్రమలు కొప్పర్తి క్యారీడార్ లో ఏర్పాటు చేసి లక్షలాది మంది యువతకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అంటున్నారు.

# ఎల్ఐసీ జీవన్ శాంతి పాలసీ.. ఒక్కసారి ఇన్వెస్ట్ చేస్తే జీవితాంతం డబ్బులు పొందే ఛాన్స్!

అమరావతి : దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జీవన్ శాంతి పాలసీ పేరుతో ఒక పాలసీని అమలు చేస్తుండగా ఈ పాలసీ వల్ల ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.వృద్ధాప్యంలో ప్రాథమిక అవసరాలు తీరడానికి రెగ్యులర్ ఆదాయం కావాలని భావించే వాళ్లకు ఈ స్కీమ్ బెస్ట్ స్కీమ్ అవుతుందని చెప్పవచ్చు. రిటైర్మెంట్ తర్వాత ఆర్థికంగా, స్వతంత్రంగా ఉండాలని భావించే వాళ్లు ఈ స్కీమ్ పై దృష్టి పెడితే మంచిది.ఒకేసారి ఎక్కువ మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి ఎన్నో స్కీమ్స్ ఉన్నా ఆ స్కీమ్స్ కంటే ఎక్కువ మొత్తం వడ్డీ రూపంలో పొందాలని భావించే వాళ్లకు మాత్రం ఎల్ఐసీ జీవన్ శాంతి పాలసీ బెస్ట్ పాలసీ అవుతుంది. ఈ స్కీమ్ ద్వారా నెలకు 10000 రూపాయలు, అంతకంటే ఎక్కువ మొత్తం ఆదాయం పొందే అవకాశం అయితే ఉంటుందని చెప్పవచ్చు. ఇండివిడ్యువల్, సింగిల్ ప్రీమియం, నాన్ లింక్డ్, నాన్ పార్టిసిపేటింగ్ డిఫర్డ్ యాన్యుటీ ప్లాన్ గా ఈ ప్లాన్ ఉంది.సింగిల్ లైఫ్ యాన్యుటీ, డిఫర్డ్ జాయింట్ లైఫ్ యాన్యుటీ ఆప్షన్స్ ఈ పాలసీలో ఉంటాయి. సింగిల్ లైఫ్ యాన్యుటీ లేదా జాయింట్ లైఫ్ యాన్యుటీ ఆప్షన్లలో ఒకటి ఎంచుకునే ఛాన్స్ ఉండగా పాలసీ హోల్డర్ జీవించి ఉన్నంత కాలం సింగిల్ లైఫ్ యాన్యుటీ పేమెంట్స్ పొందే అవకాశాలు ఉంటాయి. జాయింట్ లైఫ్ యాన్యుటీ ప్లాన్ ఎంచుకుంటే జీవిత భాగస్వామిలలో ఎవరో ఒకరు జీవించి ఉన్నంత వరకు పెన్షన్ పొందవచ్చు. ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థికంగా చేయూత అందించడంలో ఈ స్కీమ్ ఎంతగానో ఉపయోగపడుతుంది.ఎల్ఐసీ జీవన్ శాంతి పాలసీలో ఇన్వెస్ట్ చేసేవాళ్లు ఈ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేసే అవకాశం అయితే ఉంటుందని చెప్పవచ్చు. 30 నుంచి 79 సంవత్సరాల మధ్య ఉన్నవాళ్లు ఈ పాలసీని తీసుకోవడానికి అర్హులు కాగా ఈ స్కీమ్ లో 12 సంవత్సరాలు యాన్యుటీ చెల్లింపులను వాయిదా వేస్తే 13వ సంవత్సరం నుంచి ఏకంగా 1,32,920 పొందే అవకాశాలు అయితే ఉంటాయని చెప్పవచ్చు.

# జనసేనలో కర్చీఫ్ వేస్తున్న బొత్స



అమరావతి : ఏపీ రాజకీయాల్లో బొత్స కుటుంబానిది ప్రత్యేక స్థానం. పిసిసిఎస్ అధ్యక్షుడిగా ప్రస్థానం ప్రారంభించిన బొత్స సత్యనారాయణ.. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు స్థాయికి ఎదిగారు.ఒకానొక దశలో ముఖ్యమంత్రి పదవికి కూడా ఆయన పేరు వినిపించింది. అయితే రాజకీయాలు ఎప్పుడు ఒకలా ఉండవు. విజయనగరం జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర రాజకీయాలను శాసించిన ఆయన గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఎన్నికల్లో మొత్తం ఆ కుటుంబం అంతా ఓడిపోయింది. చీపురుపల్లి నుంచి బొత్స సత్యనారాయణ, గజపతినగరం నుంచి ఆయన సోదరుడు అప్పల నరసయ్య, నెల్లిమర్ల నుంచి సమీప బంధువు బడ్డు కొండ అప్పలనాయుడు ఓడిపోయారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా బరిలో దిగిన బొత్స అనుచరులు దారుణంగా ఓటమి పాలయ్యారు. ఇది చాలదన్నట్టు విశాఖ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేసిన బొత్స సత్యనారాయణ భార్య ఝాన్సీ లక్ష్మి సైతం ఓడిపోయారు. దీంతో బొత్స కుటుంబ రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ స్థానిక సంస్థలఎమ్మెల్సీ స్థానం నుంచి విజయం సాధించారు బొత్స. అయితే వైసీపీ పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేకపోవడంతో పునరాలోచనలో పడ్డారు కుటుంబ సభ్యులను జనసేనలోకి పంపిస్తున్నారు. ఇప్పుడు ఏపీ పొలిటికల్ సర్కిల్లో ఇదే ఆసక్తికర చర్చ.

**బొత్స కుటుంబానిదే హవా**

విజయనగరంలో బొత్స కుటుంబానిదే హవా. ముగ్గురు ఎమ్మెల్యేలు, ఒక జడ్పీ చైర్మన్, ఆపై మంత్రి పదవి ఆ కుటుంబానికి ఉండేది.మిగతానియోజకవర్గ ఎమ్మెల్యేలు సైతం వారి అనుచరులే.అందుకే ఏ పార్టీ అయినా బొత్స విషయంలో భయపడేది. అయితే రాజకీయాలు ఎప్పుడు ఒకేలా ఉండవు. ఎప్పటికప్పుడు మార్పులు సంభవిస్తుంటాయి. ఇది సీనియర్ నేత బొత్స కు తెలియంది కాదు. అందుకే ఇప్పుడు వైసిపి లో ఉన్న ఆయన.. ఇప్పటికిప్పుడు పార్టీని విడిచి పెట్టే ఛాన్స్ లేదు. అందుకే ముందుగా తన కుటుంబ సభ్యులను జనసేనలోకి పంపిస్తున్నారు. బొత్స సోదరుడు లక్ష్మణరావు జనసేనలో చేరనున్నారు. అక్టోబర్ 3న ముహూర్తం కూడా నిర్ణయించారు.

**మాస్ ఫాలోయింగ్**

బొత్స కుటుంబానికి మాస్ ఫాలోయింగ్ ఉంది. అయితే ఈ ఎన్నికల్లో అది పనిచేయలేదు. వచ్చే ఎన్నికల నాటికి పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పడం అంత ఈజీ కాదు. అందుకే ముందు జాగ్రత్త చర్యగా బొత్స తన సోదరుడిని జనసేనలోకి పంపుతున్నట్లు తెలుస్తోంది. బొత్స సత్యనారాయణ అనుమతి లేనిదే ఆ కుటుంబంలో చిన్నపాటి వ్యవహారం కూడా నడవదు. అటువంటిదిసోదరుడు జనసేనలో చేరుతున్నారంటే బొత్సకు తెలియకుండా జరగదు.కచ్చితంగా అందులో బొత్స స్కెచ్ ఉన్నట్లు విశ్లేషణలు సైతం ప్రారంభమయ్యాయి. మొత్తానికి అయితే ముందుగానే ఒక ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసుకున్నారు బొత్స.

**ప్రత్యామ్నయం దొరకడంతో**

అయితే వైసీపీలో రకరకాల ప్రచారం మొదలైంది.వాస్తవానికి ఎన్నికలకు ముందు బొత్స జనసేనలో చేరుతారని ప్రచారం జరిగింది. కానీ ఆయన వైసిపి లోనే ఉండిపోయారు. వాస్తవానికి వైసీపీ ఆవిర్భావ సమయంలో ఉమ్మడి రాష్ట్రానికి కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉండేవారు బొత్స. 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ లోనే కొనసాగారు. వైసీపీలో చేరలేదు. జగన్ తో పాటు వైసిపి విధానాలను వ్యతిరేకించారు. అయితే అప్పట్లో ప్రత్యామ్నాయం లేకపోవడంతో 2019 ఎన్నికల్లో వైసీపీలో చేరారు. ఆ ఎన్నికల్లో వైసీపీలో చేరి విజయనగరంతో పాటు ఉత్తరాంధ్రలో వైసీపీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. అందుకే జగన్ సైతంబొత్సకు మంత్రి పదవి ఇచ్చారు.విస్తరణలో సైతం కొనసాగించారు. అప్పట్లో ప్రత్యామ్నాయం లేకపోవడంతో వైసీపీని నమ్ముకున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# డిక్లరేషన్ ఇస్తేనే జగన్‌కు శ్రీవారి దర్శనం

అమరావతి :పాప ప్రక్షాళన చేసుకునేందుకు వైసీపీ రంగంలోకి దిగింది. లడ్డూ కల్తీ వ్యవహారం పూర్తిగా మెడకు చుట్టేసుకోవడంతో ఏం చేయాలో తెలియక.. గుళ్లల్లో పూజలు చేయాలని నిర్ణయించుకున్నారు.ఇప్పటి వరకూ అలాంటి ఆలోచన కూడా చేయలేదు. హిందువులంతా తమకు దూరమవుతున్నారని అర్థం కావడంతో హఠాత్తుగా రంగంలోకి దిగారు. ఇరవై ఎనిమిదో తేదీన వైసీపీ నేతలు ఆలయాల్లో పూజలు చేయాలని పిలుపునిచ్చారు.జగన్ ఆ రోజున నడుచుకుంటూ తిరుమలకు వెళ్తారని వైసీపీ వర్గాలు ప్రచారం చేస్తున్నాయి. కానీ ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. తిరుమల విషయంలో రాజకీయాలు ఏమైనా చేయాలనుకుంటే కొండ కిందనే చేయాలి. కొండ పైన చేస్తే భక్తులు మరింత ఆగ్రహం చెందుతారు. తిరుమల విషయంలో జగన్ రెడ్డి తీరు గతంలో అనేక సార్లు వివాదాస్పదమయింది. ఆయన శ్రీవారిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇచ్చేందుకు కూడా అంగీకరించరు.అధికారంలో ఉన్నప్పుడు.. అధికారంలో లేనప్పుడు కూడా రుబాబు చేస్తూ దర్శనానికి వెళ్లిపోయేవారు. కానీ ఇప్పుడు చాలా స్పష్టంగా ఆయన డిక్లరేషన్ ఇస్తేనే దర్శనానికి అనుమతిస్తారు. ఇంత వివాదం జరిగిన తర్వాత ఆయనను డిక్లరేషన్ ఇవ్వకుండా లోపలికి పంపే అవకాశం ఉండదు. శ్రీవారిపై నమ్మకం ఉందని డిక్లరేషన్ ఇస్తే ఆయన అన్యమతస్తుడని అధికారికంగా అంగీకరించినట్లు అవుతంది. ఇవ్వకపోతే శ్రీవారిపై భక్తి , నమ్మకం లేనట్లే . అందుకే .. తిరుమల శ్రీవారి దర్శనానికి జగన్ వెళ్లేది చివరికి వరకూ నమ్మలేమని వైసీపీ వర్గాలంటున్నాయి.

# లిప్‌స్టిక్ ఎంత పని చేసింది.. ఏకంగా ఉద్యోగానికే ఎసరు పెట్టిందిగా..



అమరావతి : లిప్‌స్టిక్ పెట్టుకున్నందుకే చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ప్రియ తనను బదిలీ చేశారని.. ఇది మహిళలకు అన్యాయం, మానవ హక్కుల ఉల్లంఘనేనని దాపేదార్ మాధవి ఆరోపించారు.చెన్నై కార్పొరేషన్ కార్యాలయం నుంచి మనాలి జోన్‌కు బదిలీ అయిన దాపేదార్ మాధవిని కూడా ఎందుకు బదిలీ చేశారో కొన్నియు విషయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 50 ఏళ్ల మాధవి చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ప్రియ వద్ద టేపీదార్‌గా పనిచేస్తున్నారు. మేయర్ ముందు వెళ్లి మేయర్ వస్తున్నారని ప్రకటించడమే ఆమె పని. మేయర్ ప్రియ ప్రైవేట్ సెక్రటరీ శివశంకర్ ఆగస్టు 6న ఆయనకు మెమో పంపారు. అందులో.. మీరు మా పనికి ఆలస్యం చేస్తున్నారు. మీరు అప్పగించిన పనిని సక్రమంగా చేయడం లేదు.. అలాగే ఉన్నతాధికారుల ఆదేశాలను బేఖాతరు చేశారు. దీనికి దాపేటర మాధవి సమాధానం ఇవ్వడంతో ఆమెను మనాలికి బదిలీ చేశారు.అయితే ఈ కేసులో మేయర్ ప్రియాతో సమానంగా లిప్‌స్టిక్ వేసినందుకే చెన్నై కార్పొరేషన్ మేయర్ తనని బదిలీ చేశారని దబేదార్ మాధవి ఆరోపించారు. ఈ విషయమై ఆమె ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.. ఇటీవల లిప్‌స్టిక్ అంతా వేయకూడదు.. అంటూ వార్నింగ్ ఇచ్చారు. నాకే కాదు, నాతో పాటు ఇద్దరు ముగ్గురు సహోద్యోగులను హెచ్చరించింది. వారి పేర్లు చెప్పనక్కర్లేదు. తర్వాత సహోద్యోగి వైపు చూసి మీరు కూడా వాళ్లలానే లిప్ స్టిక్ వేసుకోండి. మీ లిప్ స్టిక్, మేడమ్ లిప్ స్టిక్ ఒకేలా ఉన్నాయి. ఆ స్టైల్ వేసుకోకూడదు అని చెప్పారని తెలిపారు.దానికి నేను చిన్నప్పటి నుంచి వేసుకుంటున్నాను.. ఇప్పుడు దీన్ని మార్చలేను.. నాకు నచ్చినవి వాడుకోవచ్చు. నేను పనిలో బాగానే ఉన్నా.. నేను ప్రశాంతంగా తిరిగి వచ్చాను.. ఆ తర్వాత మాత్రమే వారంలోగా అభియోగాలు మోపారు.. మా ఆఫీస్ లోపల ఉద్యోగులు ఒకరితో ఒకరు మాట్లాడు కోకూడదని రూల్ పెట్టారు. ఇదిలా ఉండగా, దాపేటర్ మాధవి బదిలీపై వచ్చిన వార్తలన్నీ తప్పని, లిప్ స్టిక్ సమస్య కారణంగా ఆమెను బదిలీ చేయలేదని చెన్నై కార్పొరేషన్ స్పష్టం చేసింది.

# ఆ ఊరిలో పొయ్యి కూడా వెలగదు. మరి ఏం తింటారు? ఎలా?



న్యూఢిల్లీ : గుజరాత్‌లోని చందన్‌కీ అనే గ్రామం గురించి కొంత కాలంగా వార్తలు వస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ గ్రామం ట్రెండింగ్ లో ఉంటుంది. దీని వెనుక అసలు కారణం ఏంటి అనుకుంటున్నారా?ఈ గ్రామంలో పొయ్యి పొయ్యి వెలగదు. వంట అసలు చేయరు. ఈ ప్రత్యేక చందన్‌కీ గుజరాత్ లోని మహేసనా జిల్లా బెచరాజీ తాలూకాలో ఉంది. 2011 జనాభా లెక్కల ప్రకారం చందన్‌కీ గుజరాత్‌లోని ఒక చిన్న గ్రామం అని తెలిసింది. ఇక్కడ జనాభా దాదాపు 250 మంది ఉంటారు. అందులో 117 మంది పురుషులు, 133 మంది స్త్రీలు ఉంటారు. ఈ జనాభా వేయి వరకు చేరిందట. ప్రస్తుత జనాభా గణాంకాలు గమనిస్తే గ్రామంలో 500 మంది పౌరులు ఉంటున్నారు. మిగతా వారు వేరే ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. ఈ ఊరిలో ఎక్కువగా సీనియర్ సిటిజన్లే ఉంటారు.ఈ ఊరిలో ఎవరు కూడా వంట చేయరు. వీరి ఆహారం కోసం ఇక్కడి ప్రజలందరికీ కమ్యూనిటీ హాల్ ఉంటుంది. ఇందులో రోజుకు రెండుసార్లు భోజనం వడ్డిస్తారు. ఇక వీరందరూ కలిసి అక్కడే భోజనం చేస్తుంటారు. ఈ ఆహారం కోసం ఒక్కొక్కరికి నెలకు 2000 రూపాయలు డిపాజిట్ చేయాలి. ఇక్కడ సాంప్రదాయ గుజరాతీ ఆహారం ఉంటుంది. ప్రత్యేక శ్రద్ధ తో రుచి, నాణ్యతలో ఎలాంటి కాంప్రమైజ్ అవరు.చందన్‌కీ గ్రామ సర్పంచ్ పూనంబహాయి పటేల్ దీన్ని ప్రారంభిం చారు. 20 సంవత్సరాలు న్యూయార్క్‌లో పనిచేసిన పటేల్ తన స్వగ్రామా నికి తర్వాత వచ్చారట. ఈ క్రమంలోనే తన ఊర్లోని పరిస్థితులు గమనిం చగా.. ఎక్కువ మంది వృద్ధులు ఉన్నారని తెలిసింది. యువత ఉద్యోగాల కోసం పట్టణాలకు వెల్లడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇక మిగిలిన వృద్ధులు ఇతర పనుల కోసం ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు డబ్బులు పంపించినా వారి అవసరాలు తీర్చే వారు లేరట. కుటుంబ వ్యవస్థలో మార్పులతో చాలా మంది వృద్ధులు గ్రామంలో ఒంటరిగా ఉండే పరిస్థితు లు నెలకొన్నాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పూనా ంబాయి పటేల్ చందన్‌కీ ఊరిలో అందరు ఒకే కుటుంబం మాదిరి కలిసి ఉండాలి అనుకున్నారు. అందుకే ఇలా గ్రామంలో కమ్యూనిటీ భోజన హా ల్‌ను ప్రారంభించారు. ఇక్కడ కలిసి భోజనం చేస్తార. ఒక్కొక్క రుగా ఇందులో చేరుతూ క్రమంగా ఊరు మొత్తం చేరిపోయింది.చందన్‌కీ గ్రామంలోని ఏ ఇంట్లో అయినా సరే ఆహారం వండరు. కమ్యూనిటీ హాల్‌లో నే అందరూ కలిసి తింటారు. తమ పిల్లలు, కుటుంబ సభ్యులు తమ వద్ద లేకపోయినా ఆ ఊరంతా కుటుంబం మాదిరి ఉంటారు. చందన్‌కీ గ్రామంలోని ఈ సంప్రదాయాన్ని చూసేందుకు దేశ, విదేశాల నుంచి చాలా మంది వస్తుంటారు. చాలా డిఫరెంట్ ఆలోచన కానీ బాగుంది కదా..

# బాబోయ్ డెవిల్ బర్డ్..! గంటకు 112కి.మీ వేగంతో ఏడాది పాటు ఆగకుండా ఎగిరే పక్షి



అమరావతి :ఒక పక్షి దాదాపు 10 నెలలు లేదా 1 సంవత్సరం పాటు ఆగకుండా ఎగురుతుందని చెబితే నమ్మగలరా..? కానీ, ఇది నిజం.. ఒక పక్షి నెలల తరబడి భూమిపై దిగకుండా గాల్లోనే ఎగురుతూ ఉంటుంది.నేలపై అడుగు కూడా పెట్టకుండానే యూరప్ నుంచి ఆఫ్రికాకు వెళ్లి మళ్లీ వెనక్కి వస్తాయి. పక్షి ప్రపంచంలో దీనిని దెయ్యం అని కూడా అంటారు. ఈ పక్షులు ఎంతో అద్భుతమైన లక్షణాలు కలిగి ఉన్నాయి. వాటికి ఎగిరి వేగంతో పాటు.. గాల్లోనే ఆహారం కోసం వేటాడే లక్షణం ఉంటుంది. కేవలం సంతానం కోసం మాత్రమే అవి అవి నేలకు దిగి వస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. ఇలాంటి విచిత్రమైన పక్షి గురించి ఇక్కడ తెలుసుకుందాం..ఏడాది పొడవునా గాల్లో ఎగురుతూనే ఉండే పక్షి స్విఫ్ట్.. ఈ పక్షి గాలిలో తినడం, గూడు కోసం పదార్థాలను సేకరించడం వంటి ప్రతిదీ చేయగలవు. నేలపైకి దిగాల్సిన అవసరం లేదు. ఈ స్విఫ్ట్‌లు చాలా పొడవాటి రెక్కలు, చిన్న కాళ్ళను కలిగి ఉంటాయి. కాబట్టి, అవి నేల నుండి నేరుగా గాల్లోకి ఎగరలేవు. అవి ఎగరాలంటే కొంత ఎత్తు కావాలని పరిశోధకులు చెబుతున్నారు. వాటిపై పరిశోధన జరిపిన శాస్త్రవేత్తలు షాకింగ్ విషయాలు గుర్తించారు. సాధారణ స్విఫ్ట్‌లు తరచుగా గుంపులుగా విహరిస్తాయి. వాటి అరుపుల ధ్వని, వారి ఫోర్క్డ్ తోక, ముదురు రంగు, వాటి జీవితంలోని మర్మమైన లక్షణాలను సూచిస్తుంది. అవి తమ సుదీర్ఘ ప్రయాణంలో 99శాతం కంటే ఎక్కువ గాలిలో గడుపుతున్నాయని కనుగొన్నారు. ఎప్పుడూ ఎగరడం వల్ల స్విఫ్ట్‌లు చాలా వేగంగా, చురుకైనవిగా మారతాయి. సాధారణ స్విఫ్ట్ ఎగురుతున్నప్పుడు కీటకాలను తింటుంది. ఈ పక్షి గాలిలోనే ఈ కీటకాలను వేటాడుతుంది. కామన్ స్విఫ్ట్ ఒక వలస పక్షి.. ఇది శీతాకాలంలో వెచ్చని ప్రాంతాల వైపు ప్రయాణిస్తుంది.సగటున, స్విఫ్ట్‌లు భూమిపై వారి బసలో 0.64శాతం మాత్రమే దిగుతాయి. వలస సమయంలో ఆల్పైన్ స్విఫ్ట్‌లు దాదాపుగా 200 రోజుల వరకు నాన్‌స్టాప్‌గా ఎగురుతాయి. గాలిలో బతికేందుకు స్విఫ్ట్‌లు ఎగిరే కీటకాలను తింటాయి. ఇక గూడు విషయానికి వస్తే.. స్విఫ్ట్‌లు చెట్ల బోలు, తొర్రలను గూడుగా చేసుకుంటాయి. కానీ, ప్రస్తుత కాంక్రీట్ జంగిల్‌లో ఇలాంటి ఆవాసాలు కొరతగా మారడంతో, అవి పట్టణ పరిసరాలకు మారుతున్నాయి. ఇది నిరంతరాయంగా ఎగరడం మాత్రమే కాదు, దాని ప్రత్యేకతలలో ఒకటి దాని వేగం. స్విఫ్ట్ గంటకు 112 కిలోమీటర్ల వేగంతో ఎగరగలదని నిపుణులు చెబుతున్నారు. ఇది నెలల తరబడి గాలిలోనే ఉంటుంది. సంతానోత్పత్తి కాలంలో, వాతావరణం అనుకూలించని సమయంలో మాత్రమే అవి భూమిపై ల్యాండ్ అవుతాయి.

# తిరుమల లడ్డూ వివాదం.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



అమరావతి : ఏపీలోని తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదం కల్తీ పై దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. ఈ క్రమంలో తిరుమల లడ్డూ కల్తీ వివాదం పై చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే.ఈ ఘటనపై అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం కూడా అలర్ట్ అయ్యింది. శ్రీవారి లడ్డూ తయారీకి గత వైసీపీ ప్రభుత్వం కల్తీ నెయ్యి వాడిందనే వార్త తెరపైకి రావడంతో మిగతా ఆలయాల్లో పరిస్థితేంటి? ఎలాంటి నెయ్యి వాడుతున్నారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆలయాల్లో వినియోగించే నెయ్యి, ఇతర పదార్థాలను తనిఖీ చేసి ల్యాబ్‌కు పంపించాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించింది. ఇక పై లడ్డూలు, ప్రసాదాల తయారీకి ప్రభుత్వ పాడి పరిశ్రమాభివృద్ధి సమాఖ్య ఆధ్వర్యంలోని విజయ డెయిరీ నుంచే నెయ్యి, పాలను కొనుగోలు చేయాలని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఆలయాల ప్రతినిధులు కమీషన్ల కోసం ప్రైవేటు సంస్థల నుంచి వీటిని కొనుగోలు చేశారని తెలిసి సర్కార్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల తెలంగాణలో విజయ డెయిరీ నెయ్యికి డిమాండ్ ఒక్కసారిగా పెరగనుంది.

# పారాసెటమాల్ సహా 53 మందులు నాణ్యత పరీక్షలో విఫలం! విటమిన్ మాత్రలు ప్రమాదకరం

అమరావతి : తక్కువ నాణ్యత గల పారాసెటమాల్‌తో సహా సాధారణంగా ఉపయోగించే అనేక మందులు, పరీక్షలో విఫలమయ్యాయి, మల్టీ విటమిన్‌లతో సహా అనేక మాత్రలు తక్కువ నాణ్యతతో ఉన్నాయని నిరూపించబడింది పారాసెటమాల్ ఫెయిల్ క్వాలిటీ టెస్ట్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నెలవారీ డ్రగ్ అలర్ట్ జారీ చేసింది.పారాసెటమాల్ సహా 53 మందులు నాణ్యత పరీక్షలో విఫలమయ్యాయని హెచ్చరించింది.మీకు జ్వరం లేదా నొప్పి ఉన్నప్పుడు మీరు వెంటనే పారాసెటమాల్ తీసుకుంటే, జాగ్రత్తగా ఉండండి. దేశంలోని డ్రగ్ రెగ్యులేటర్ సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ తాజాగా నెలవారీ ఔషధ హెచ్చరికలను జారీ చేసింది. ఇందులో పారాసెటమాల్‌తో సహా 53 మందులు నాణ్యత పరీక్షలో విఫలమయ్యాయి. ఈ మందులలో కాల్షియం మరియు విటమిన్ D3 సప్లిమెంట్లు, యాంటీ డయాబెటిక్ మాత్రలు మరియు అధిక రక్తపోటు కోసం మందులు కూడా ఉన్నాయి. ఈ నివేదిక సామాన్యుడి ఆరోగ్యంపై ఆందోళన కలిగిస్తోంది.CDSCO ఈ 53 ఔషధాలను ప్రామాణిక నాణ్యత లేని హెచ్చరికగా ప్రకటించింది. రాష్ట్ర ఔషధ అధికారులు నిర్వహించే నెలవారీ నమూనా నుండి NSQ హెచ్చరికలు రూపొందించబడ్డాయి.



నాణ్యతా పరీక్షలో ఉత్తీర్ణత సాధించని ఔషధాలలో విటమిన్ సి మరియు డి3 రీ టాబ్లెట్లు షెల్కాల్, విటమిన్ బి కాంప్లెక్స్ మరియు విటమిన్ సి సాఫ్ట్‌జెల్స్, యాంటాసిడ్ పెయిన్-డి, పారాసెటమాల్ టాబ్లెట్ ఐపి 500 ఎంజి, డయాబెటిస్ మెడిసిన్ గ్లిమెపిరైడ్ ఉన్నాయి.

**ఏ కంపెనీలు ఈ మందులను తయారుచేస్తాయి?**

ఈ ఔషధాలను హెటెరో డ్రగ్స్, ఆల్కెమ్ లేబొరేటరీస్, హిందుస్థాన్ యాంటీబయాటిక్స్ లిమిటెడ్, కర్ణాటక యాంటీబయాటిక్స్ అండ్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్, మెగ్ లైఫ్‌సైన్సెస్ మరియు ప్యూర్ అండ్ క్యూర్ హెల్త్‌కేర్ వంటి కంపెనీలు తయారు చేస్తున్నాయి. కడుపు ఇన్ఫెక్షన్ల చికిత్సకు విస్తృతంగా ఉపయోగించే మెట్రోనిడాజోల్ అనే ఔషధం నాణ్యత పరీక్షల్లో కూడా విఫలమైంది. ఈ ఔషధాన్ని పిఎస్‌యు కంపెనీ హిందుస్థాన్ యాంటీబయాటిక్ లిమిటెడ్ తయారు చేసింది. కానీ, ఈ కంపెనీలు దీనికి బాధ్యత వహించడం లేదు.

**కంపెనీలు బాధ్యత తీసుకోకుండా తప్పించుకుంటున్నాయి**

నాణ్యతా పరీక్షల్లో విఫలమైన మందుల జాబితాలను డ్రగ్ రెగ్యులేటర్ విడుదల చేసింది. మొదటి జాబితాలో 48 ప్రముఖ ఔషధాల పేర్లు ఉన్నాయి. అదే సమయంలో, 5 మందులు రెండవ జాబితాలో చేర్చబడ్డాయి, ఇందులో నాణ్యత పరీక్షలో విఫలమైన ఫార్మాస్యూటికల్ కంపెనీలకు ప్రతిస్పందన విభాగం కూడా ఉంది, అయితే ఈ కంపెనీలు బాధ్యత వహించడానికి నిరాకరిస్తున్నాయని, మందులను నకిలీ అని వస్తున్నా వారి నుండి ఎలాంటి ప్రతిస్పందనలు లేవు. మరి ఈ కంపెనీలపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# వంగవీటి రాధాకు ఆసుపత్రికి తరలింపు



అమరావతి :టీడీపీ నేత వంగవీటి రాధా గుండె పోటు వచ్చింది. తెల్లవారుజామున ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు విజయవాడలోని ఓ ప్రముఖ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం డాక్టర్ల అబ్జర్వేషన్‌లో వంగవీటి రాధా ఉన్నారు. స్వల్పంగా గుండెపోటు వచ్చిందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నది డాక్టర్ల మాట. మరో 48 గంటల పర్యవేక్షణలో ఉండాలని రాధా కుటుంబ సభ్యులకు వైద్యులు సూచన చేశారు.దీనికి సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి వుంది. వంగవీటి రాధా అనారోగ్యం విషయం తెలియగానే ఆయన అభిమానులు ఇంటికి చేరుకున్నారు. రాధాకు ఏమైందంటూ తెలుసుకునే ప్రయత్నం చేశారు.ప్రస్తుతం ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని చెప్పడంతో అక్కడి ఆసుపత్రికి వెళ్లారు. కొద్దిరోజులు వంగవీటి రాధా యాక్టివ్‌గా లేరని ఇరుగుపొరుగు వారు చెబుతున్నారు. కారణాలు ఏంటనేది తెలీదని అంటున్నారు.

# వంశీతో ఫ్రెండ్లీ పాలిటిక్స్ - విజయా డైరీ చైర్మన్‌కు ఉద్వాసన?

అమరావతి : కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం . విజయా డెయిరీ చైర్మన్ గా మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధన్ రావు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ప్రస్తుత చైర్మన్ చలసాని ఆంజనేయులు ఐదేళ్లుగా పదవిలో ఉన్నారు.ఆయన రాజకీయంగా పదవి పొందినా తరవాత పదవి కోసం వైసీపీతో రాజీ చేసుకున్నారన్న అనుమానం టీడీపీ వర్గాల్లో ఉంది. దానికి తగ్గట్లుగానే ఆయన ఐదేళ్లలో పార్టీ కార్యక్రమాల్లో ఎక్కడా పెద్దగా పాల్గొనలేదు. పైగా ఇటీవల గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుపై .. వైసీపీ నేతలతో కలిసి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.ఇటీవల యార్లగడ్డ వెంకట్రావు చలసానిపై మండిపడ్డారు. వల్లభనేని వంశీతో టచ్ లో ఉంటూ%ొ% సాక్షి ద్వారా తనపై తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఎందుకు బయటకు రాలేదని..

ఎన్నికల్లో ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. దీనిపై చలసాని కూడా స్పందించారు. తాను టీడీపీ కోసమే పని చేశానని చెప్పుకొచ్చారు. కానీ ఆయన డబుల్ గేమ్ ఆడారని కృష్ణా జిల్లాలో టీడీపీ నేతలందరికీ క్లారిటీ ఉంది. అందుకే చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయనతో రాజీనామా చేయించాలని ఆదేశించినట్లుగా చెబుతున్నారు.చంద్రబాబును కలిసి ఓ సారి తన వాదన వినిపించి రాజీనామా చేయాలని చలసాని ఆంజనేయులు భావిస్తున్నారు. ఇటీవలి కాలంలో ముగ్గురు డైరక్టర్ల ఎన్నిక విషయంలోనూ ఆయన ఒంటెద్దు పోకడలకు పోయారు. ఇప్పుడు కూడా డైరక్టర్లందరి మద్దతు తనకే ఉందని ఆయన అంతర్గతంగా చెబుతున్నట్లుగా ప్రచారం జరుగు తోంది. పాలబూత్‌లను కూడా వైసీపీ వారికే కేటాయించారు. అదేమంటే.. విజయాడైరీతో రాజకీయాలతో సంబంధం లేదని.. ఆయన చెబుతున్నారు. మరి వైసీపీ వాళ్లకు ఎందుకిచ్చారంటే.. ఆయన వద్ద సమాధానం లేదు.మొత్తంగా పదవిని కాపాడుకోవడానికి వంశీతో సన్నిహితంగా ఉండి.. ఐదేళ్లు పార్టీ కి ఎలాంటి పనులు చేయలేదు.

# హిజ్బుల్లాపై రూ.1500 కోట్ల విలువైన గన్‌పౌడర్ కురిపించిన ఇజ్రాయెల్

న్యూఢిల్లీ : లెబనాన్‌లో ఇజ్రాయెల్ సైన్యం విధ్వంసం సృష్టిస్తున్న తీరు హిజ్బుల్లా అంతం చాలా దగ్గర్లోనే ఉందన్న సందేశం వస్తుంది. హిజ్బుల్లా పరిస్థితి గాజాలోని హమాస్ పరిస్థితి కూడా అంతే.కేవలం నాలుగు రోజుల ఆపరేషన్ సమయంలో.. ఇజ్రాయెల్ హిజ్బుల్లా 90 శాతం నాయకత్వాన్ని తొలగించడమే కాకుండా దాని సైనిక బలాన్ని సగం నాశనం చేసింది. ఒక్కరోజులోనే హిజ్బుల్లాపై ఐడీఎఫ్ 1500 కోట్ల రూపాయల విలువైన క్షిపణుల వర్షం కురిపించినందున ఇజ్రాయెల్ ఇంత పెద్ద విజయాన్ని సాధించింది.ఇజ్రాయెల్ అనూహ్యమైన దాడిలో హిజ్బుల్లా అగ్ర నాయకత్వం తొలగించబడడమే కాకుండా దాని సైనిక బలం కూడా సగానికి తగ్గింది. ఆపరేషన్ నార్తర్న్ యారో కారణంగా.. హిజ్బుల్లా సైనిక మౌలిక సదుపాయాలలో సగం ధ్వంసమైందని ఇజ్రాయెల్, అమెరికా చెబుతున్నాయి. ఇజ్రాయెల్ ఆర్మీ ప్రకారం, లెబనాన్‌లో 1 రోజులో 1500 కోట్ల రూపాయల విలువైన క్షిపణులను ప్రయోగించింది. ఐడీఎఫ్ తన నివేదికలో హిజ్బుల్లా అగ్ర నాయకత్వంలో ఇప్పుడు ముగ్గురు వ్యక్తులు మాత్రమే మిగిలి ఉన్నారు. వీరు చీఫ్ హసన్ నస్రల్లా, హిజ్బుల్లా దక్షిణ ఫ్రంట్ కమాండర్ అలీ కరాకి, బదర్ యూనిట్ హెడ్ అబూ అలీ. ఇప్పుడు హిజ్బుల్లా నాయకత్వంలో ఈ ముగ్గురు మాత్రమే మిగిలారు. మిగిలిన 18 మంది తొలగించబడ్డారు.ఇజ్రాయెల్ హిజ్బుల్లా సగం సైనిక శక్తిని నాశనం చేసింది. ఐడిఎఫ్ ప్రకారం, మూడు రోజుల క్రితం వరకు హిజ్బుల్లా వద్ద 1 లక్షా 40 వేల రాకెట్లు, క్షిపణుల నిల్వ ఉంది. అయితే ఇజ్రాయెల్ భీకర దాడిలో హిజ్బుల్లా సగం రాకెట్లు, క్షిపణులను నాశనం చేసింది. అంటే దాదాపు 70 వేల రాకెట్లు, క్షిపణులు దగ్ధమయ్యాయి. ఇప్పుడు హిజ్బుల్లా వద్ద దాదాపు 70 వేల రాకెట్లు, క్షిపణులు మిగిలి ఉన్నాయి. హిజ్బుల్లా 50 శాతం ఆయుధాలను, దాని రాకెట్ లాంచ్ ప్యాడ్‌లలో 50 శాతం, దాని స్థావరాలలో 60 శాతం శిధిలాలుగా మార్చినట్లు ఐడీఎఫ్ పేర్కొంది.ఇజ్రాయెల్ దాడి తదుపరి దశ లెబనాన్‌లో ప్రారంభం కానుందని నమ్ముతారు. అందుకే ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ లెబనాన్‌ను



ఖాళీ చేస్తోంది. ఐడీఎఫ్ మళ్లీ దక్షిణ లెబనాన్‌ను వీలైనంత త్వరగా విడిచిపెట్టమని ప్రజలను కోరుతూ కరపత్రాలను వదిలివేసింది. ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు లెబనాన్ ప్రజలకు తుది హెచ్చరిక ఇచ్చారు. ప్రజలు తమ ఇళ్లలో క్షిపణులు, గన్‌పౌడర్‌ను ఉంచడానికి హిజ్బుల్లాను అనుమతిస్తే, వారి ఇళ్లు ఖచ్చితంగా ధ్వంసం అవుతాయి.మరోవైపు, ఐడీఎఫ్ ద్వారా జారవిడిచిన కరపత్రాల కారణంగా లెబనాన్‌లో కలకలం రేగుతోంది. ఈ స్లిప్‌లలో క్యూఆర్ కోడ్ ఉందని, ప్రజలు తమ ఫోన్‌లతో ఈ క్యూఆర్ కోడ్‌ని స్కాన్ చేయాలని ఐడిఎఫ్ తెలిపింది. స్కాన్ చేసిన తర్వాత ప్రజలు ఏ ప్రాంతం ఖాళీ చేయాలి. ఎక్కడికి వెళ్లాలి అనేది తెలుస్తుంది. అయితే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయవద్దని హిజ్బుల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇది పేజర్ దాడి వంటి మొసాద్ ప్రమాదకరమైన కుట్ర అని హిజ్బుల్లా అన్నారు. బార్‌కోడ్‌లను స్కాన్ చేస్తే, వ్యక్తుల ఫోన్‌లు హ్యాక్ చేయబడతాయి. వారి సమాచారం ఇజ్రాయెల్ ఆర్మీకి చేరుతుంది. ఆమె దాడికి ఉపయోగించేది. ప్రజలు భయాందోళనల మధ్య దక్షిణ లెబనాన్ నుండి బయలుదేరుతున్నారు. ఇప్పుడు ఐడీఎఫ్ లెబనాన్‌లోకి ప్రవేశించి హిజ్బుల్లాకు వ్యతిరేకంగా గ్రౌండ్ ఆపరేషన్ ప్రారంభిస్తుందని నమ్ముతారు.

# మహిళను ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టిన ఘటన: నిందితుడు ఆత్మహత్య



బెంగళూరు/భువనేశ్వర్: బెంగళూరులో మహాలక్ష్మి(29) అనే మహిళను అతి కిరాతకంగా హత్య చేసి 59 ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టిన ఘటన దేశ వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడి కోసం కర్ణాటకతోపాటు ఒడిశా, పశ్చిమబెంగాల్, ఈశాన్య రాష్ట్రాల పోలీసు బృందాలు గాలిస్తున్న క్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. మహిళ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ముక్తిరంజన్ రాయ్ ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఒడిశాలోని భద్రక్ జిల్లాలో ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిసింది. నిందితుడు అరెస్టుకు భయపడి చెట్టుకు ఉరివేసుకున్నాడని పోలీసులు తెలిపారు. బెంగళూరులో జరిగిన ఘోరమైన నేరాన్ని ఒప్పుకుంటూ ముక్తిరంజన్ రాయ్.. సూసైడ్ నోట్ ని వదిలిపెట్టినట్లు తెలిసింది. పోస్టుమార్టం అనంతరం నిందితుడి మృతదేహాన్ని బెంగళూరు పోలీసులకు అప్పగించారు. మూడు రోజులుగా నిందితుడి కోసం గాలిస్తున్న బెంగళూరు పోలీసులకు తాము అవసరమైన సహాయాన్ని అందించామని భద్రక్ ఎస్పీ వరుణ్ గుంటుపల్లి తెలిపారు. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాధితురాలికి ఉన్న ముగ్గురు ముఖ్యమైన స్నేహితుల్లో ఒకడైన ముక్తి రంజన్ రాయ్.. ఈ కేసులో ప్రధాన అనుమానితుడిగా ఉన్నాడు. బెంగళూరులోని నెలమంగల సమీపంలో యువతిని ముక్కలుగా నరికి, ఫ్రిజ్‌లో కుక్కాడు. కాగా, సడోమా సూకిస్టిక్ అనే నేరస్వభావంతో నిందితుడు రగిలిపోయినట్లు వైద్య నిపుణులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముక్తిరంజన్ రాయ్.. ధుసూరి ప్రాంతంలో నివాసం ఉండేవాడు. బెంగళూరులోని ఒక బట్టల దుకాణంలో పని చేస్తున్నాడు. బెంగళూరు పోలీసులు రాయ్ కుటుంబ నేపథ్యం, అతని గ్రామం నుంచి ఇతర వివరాల గురించి మరింత సమాచారాన్ని సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. భర్తను వదిలి వచ్చిన బాధితురాలు.. నిందితుడితో సహజీవనం చేసినట్లు సమాచారం. అయితే, మరో వ్యక్తితో ఆమె అక్రమ సంబంధం కొనసాగిస్తుందనే అనుమానంతో నిందితుడు మహిళను అత్యంత కిరాతకంగా హత్య చేసినట్లు తెలుస్తోంది.

# మా వల్ల తప్పు జరిగింది.. క్షమించండి - మంత్రి నారా లోకేష్



అమరావతి : తన ద్వారా జరిగిన ప్రమాదంపై మంత్రి నారా లోకేష్ స్పందించారు. ఎక్స్ వేదికగా దీనికి సంబంధించి క్షమాపణలు సైతం ఆయన కోరారు. నారా లోకేష్ ప్రస్తుతం విశాఖపట్నంలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో నారా లోకేష్ కాన్వాయ్‌లోని ఓ కారు ఢీ కొనడంతో కళ్యాణ్ భరద్వాజ్ అనే వ్యక్తి కారు డ్యామేజ్ అయ్యింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్వయంగా బాధితుడు కళ్యాణ్ భరద్వాజ్ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఈ పోస్టును నారా లోకేష్‌కు ట్యాగ్ చేశారు."నారా లోకేష్ గారు..నేను మీ పరిపాలనను మరియు టీడీపీని చాలా ప్రేమిస్తున్నాను మరియు మిమ్మల్ని తిరిగి ఆదేశానికి తెచ్చినందుకు గర్విస్తున్నాను. కానీ. ఈరోజు విశాఖపట్నం హైవే వద్ద తాటిచట్లపాలెం దగ్గర మేము మీ కాన్వాయ్ వెళ్లేందుకు స్టాటిక్ మోడ్‌లో రోడ్డు పక్కన ఉండగా మీ కాన్వాయ్ నన్ను ఢీకొట్టింది, మీ కారు ఒకటి మమ్మల్ని ఢీకొట్టి వెళ్లిపోయింది" అని బాధితుడు కళ్యాణ్ భరద్వాజ్ తన పోస్ట్‌లో తెలిపారు. అంతేకాకుండా కారు డ్యామేజీ అయిన ఫొటోలను సైతం తన పోస్టుకు జత చేశారు. కళ్యాణ్ భరద్వాజ్ చేసిన పోస్టుకు మంత్రి నారా లోకేష్ స్పందించారు. "దయచేసి నా హృదయపూర్వక క్షమాపణలను అంగీకరించండి ఏwazzpogaru. నేను నా భద్రతా బృందానికి తీవ్ర జాగ్రత్తలు తీసుకోవాలని మరియు అలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశిస్తాను. నా బృందం మిమ్మల్ని సంప్రదిస్తుంది మరియు డెంట్‌ను సరిచేయడానికి అయ్యే ఖర్చులను భరిస్తుంది" అంటూ మంత్రి రిప్లై ఇచ్చారు. లోకేష్ పోస్టుకు కళ్యాణ్ భరద్వాజ్ తిరిగి రిప్లై ఇచ్చారు. తన కాంటాక్ట్ నంబర్ అంటూ ఒక ఫోన్ నంబర్ ను పేర్కొన్నారు. అలాగే లోకేష్ స్పందనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటనపై టీడీపీ శ్రేణులు, ఆ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు లోకేష్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. నాయకత్వ లక్షణాలను చూపించారంటూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. నాయకుడి లక్షణం అంటే ఇలాగే ఉండాలని.. తప్పు జరిగితే తప్పు జరిగిందని ఒప్పుకోవడమే కాకుండా క్షమాపణ కూడా చెప్పడం గ్రేట్ అంటూ టీడీపీ అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు.

# వివాదంలో మరో టీడీపీ ఎమ్మెల్యే..ఈసారి ఏకంగా సర్పంచ్ భార్య

అమరావతి : ఎమ్మెల్యేల తీరు కూటమి ప్రభుత్వానికి పెద్ద సంకటంగా మారింది. ఇప్పటికే తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం తనపై లైంగిక దాడి చేశారంటూ జిల్లా మహిళా అధ్యక్షురాలైన వరలక్ష్మి టీడీపీ అధినేతకు లేఖ రాయడం, దీనికి సంబంధించిన వీడియోలు బయటకు రావడం అన్ని కూడా చక చక జరిగిపోయాయి. లైంగిక వేధింపులకు పాల్పడ్డారని తెలియడంతో కోనేటి ఆదిమూలంను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ పార్టీ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఓ డాక్టర్‌పై కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ దాడి చేశారు. దీంతో ఆయనపై కేసు కూడా నమోదైంది. తాజాగా మరో టీడీపీ ఎమ్మెల్యే తీరు అధికార పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. ఆ ఎమ్మెల్యే మరెవ్వరో కాదు..ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలిపూడి శ్రీనివాస్. ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గర నుంచి కొలిపూడి వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఎమ్మెల్యే కారణంగా టీడీపీ సర్పంచ్ భార్య అత్మహత్యయత్నం చేయడం జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత ఎన్నికల్లో కొలికపూడి శ్రీనివాస్ గెలుపుకు చిట్టేల టీడీపీ సర్పంచ్ శ్రీనివాస్ సహకరించారు. అయితే గెలిచిన తర్వాత సర్పంచ్‌ను ఎమ్మెల్యే పూర్తిగా దూరం పెడుతూ వచ్చారు. ఇదే సమయంలో చిట్టేల సర్పంచ్ పేకాట ఆడుతూ పోలీసులకు దొరకడంతో అతనిపై ఎమ్మెల్యేపై రెచ్చిపోయారు. చిట్టేల టీడీపీ సర్పంచ్ శ్రీనివాస్‌ను టార్గెట్ చేసి బూతులు తిడుతూ.. ఆయనకు సిగ్గుంటే సర్పంచ్‌గా ఉంటాడా?. సర్పంచ్ కనపడితే చెప్పుతో కొడతానంటూ అసభ్యకర పదజాలంతో దూషించడం జరిగింది. సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఇలా తమని టార్గెట్ చేయడంతో సర్పంచ్ ఫ్యామిలీ మనస్తాపానికి గురైంది. ఈక్రమంలోనే సర్పంచ్ శ్రీనివాస్‌ను ఇలా తిట్టడంతో ఆయన భార్య, వీఆర్వో కవిత ఆత్మహత్యకు పాల్పడ్డారు.

వీఆర్వో కవిత నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు. దీంతో, వెంటనే ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు. కవిత ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్‌పై అనేక ఫిర్యాదులున్నాయి. గతంలో సదరు ఎమ్మెల్యే వైసీపీకి చెందిన నాయకుడు ఇంటిని కూల్చివేసి పెద్ద సీనే క్రియేట్ చేశారు. డ్వాక్రా మహిళలపై అసభ్యకరంగా ప్రవర్తించారనే ఆరోపణలు టీడీపీ ఎమ్మెల్యేపై ఉన్నాయి. మహిళలను అధికారికంగా ఐదు గంటల పాటు పోలీన్‌స్టేషన్‌లో ఉంచి తన అధికార దర్పాన్ని ప్రదర్శించారాయన. దీనిపై పార్టీ అధినేత చంద్రబాబు ఎమ్మెల్యేకు చీవాట్లు పెట్టడం జరిగింది. అయిన తీరు మార్చుకుని ఎమ్మెల్యే వరుస వివాదాల్లో నిలుస్తున్నారు. ఎమ్మెల్యే కొలిపూడి వ్యవహార శైలి నియోజకవర్గంలోనే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా వ్యతిరేక ముద్ర పడేలా చేస్తోందన్న భయం టీడీపీలో నెలకొంది. దీంతో ఆ ఎమ్మెల్యేను ఎలా నిరోధించాలో అర్థం కాక టీడీపీ నేతలు పట్టుకుంటున్నారు. మరి ఎమ్మెల్యే కొలిపూడి శ్రీనివాస్‌పై టీడీపీ అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# ఎక్కవ మాట్లాడొద్దు - పార్టీ నేతలకు చంద్రబాబు హెచ్చరిక..!



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలను హెచ్చరించారు. నామినేటెడ్ పదవులు రాని కొందరు పార్టీ నేతలు చేసిన వ్యాఖ్యల పైన చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఇవ్వాల్సిన పదవులు చాలా ఉన్నాయని చెప్పారు. దశల వారీగా ఇస్తామని వెల్లడించారు. కొందరు నాయకులు ఎక్కువ మాట్లాడుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేసారు. క్రమశిక్షణ తప్పితే కఠినంగా ఉంటానని హెచ్చరించారు.

**చంద్రబాబు ఆగ్రహం:** నామినేటెడ్ పదవులు పొందిన కూటమి పార్టీ నాయకులతో సీఎం భేటీ అయ్యారు. పదవులకు వన్నె తెచ్చేలా వ్యవహరించాలని వారికి సీఎం దిశానిర్దేశం చేశారు. టీడీపీ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరాం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పోరాడి జైలుకు వెళ్లారని, ఆయనకు పార్టీ నుంచి చేయాల్సి ఉందని, చేస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆయనకు న్యాయం చేస్తామన్నారు. ప్రతిపక్షంలో ఉన్న కాలంలో ఎవరేం చేశారో అన్నీ చూశానని చెప్పారు. ఇవ్వాల్సిన పదవులు చాలా ఉన్నాయన్నారు. వాటిని దశల వారీగా ఇచ్చుకొంటూ వెళ్తామని చంద్రబాబు వెల్లడించారు.

**క్రమశిక్షణ తప్పితే :** పార్టీ అన్న తర్వాత అనేక కోణాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. సామాజిక, ప్రాంతీయ సమీకరణల వంటివి అనేకం చూడాల్సి ఉంటుందన్నారు. మూడు పార్టీలను కలుపుకొని వెళ్లాలన్నారు. ఎవరికి ఇచ్చే గౌరవం వారికి ఇస్తామని హామీ ఇచ్చారు. తాను, పవన్ కల్యాణ్ అన్నీ చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదే సమయంలో పార్టీలో క్రమశిక్షణను అందరూ పాటించాలని సూచించారు. కొందరు నాయకులు ఎక్కువ మాట్లాడుతున్నారని.. అది సరికాదని సూచించారు. క్రమ శిక్షణ తప్పితే కఠినంగా ఉంటానని చంద్రబాబు హెచ్చరించారు.

**సర్వేలో సానుకూలం:** మొదటి జాబితా ఇచ్చిన తర్వాత ఐవీఆర్ఎస్ సర్వే చేయించామని.. 95 శాతం మంది ఈ ఎంపికలపై సంతృప్తి వ్యక్తం చేశారని చెప్పారు. అవకాశాలు ఇవ్వాల్సిన వాళు ఇంకా అనేక మంది ఉన్నారన్నారు.

# లడ్డూ వివాదంపై సర్కార్ తొలి చర్య-ఏఆర్ ఫుడ్స్ పై క్రిమినల్ కేసులు..! సిట్ కు బదిలీ ?




అమరావతి : తిరుమల లడ్డూ తయారీలో కల్తీ జరిగిందంటూ సీఎం చంద్రబాబు నేరుగా ఆరోపణలు చేసిన నేపథ్యంలో ప్రభుత్వం తొలి చర్య చేపట్టింది. లడ్డూ కల్తీకి కారణమైన కల్తీ నెయ్యి సరఫరా చేసిన తమిళనాడు సంస్థ ఏఆర్ డెయిరీ ఫుడ్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. ఈ మేరకు టీటీడీ నుంచి ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో ఏఆర్ ఫుడ్స్ పై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్దమవుతున్నారు. టీటీడీ ప్రొక్యూర్‌మెంట్ విభాగం జనరల్ మేనేజర్ పి. మురళీకృష్ణ.. ఏఆర్ డెయిరీ ఫుడ్స్ పై తిరుపతి ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా ఏఆర్ డెయిరీ సంస్థపై నేరపూరిత కుట్ర, మోసం, కల్తీ సహా పలు ఇతర సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఏఆర్ డెయిరీ ఫుడ్స్ తిరుమల లడ్డూ తయారీ కోసం పంపిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు లభించినట్లు ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా టీటీడీ ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసులు పెట్టారు. తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల నుంచి భారీగా ఫిర్యాదులు వచ్చాయని, దీంతో ఆవు నెయ్యి సేకరణ విధానం, నాణ్యత అంశాలను సమీక్షించి కారణాలు గుర్తించినట్లు ఫిర్యాదులో టీటీడీ పేర్కొంది. కల్తీ నెయ్యి వల్లే లడ్డూలో సువాసన, రుచి లేకుండా పోయినట్లు ఆరోపించింది. ఈ క్రమంలో నెయ్యి నాణ్యత పెంచాలని సరఫరాదారులకు నోటీసులిచ్చి హెచ్చరికలు చేశామని, అయితే మిగతా సంస్థలు నాణ్యత పెంచినా ఏఆర్ డెయిరీ ఫుడ్స్ మాత్రం తమ తీరు మార్చుకోలేదని తెలిపింది. ఏఆర్ డెయిరీ ఫుడ్స్ సంస్థ ఈ ఏడాది జూన్ 12, 20, 25 తేదీల్లోనూ, జూలై 4వ తేదీన...ఇలా మొత్తం నాలుగు రోజుల్లో రోజుకు ఓ ట్యాంకర్ చొప్పున నాలుగు ట్యాంకర్ల నెయ్యి సరఫరా చేసిందని టీటీడీ తెలిపింది. అయితే తిరుమలలోని ల్యాబ్‌లో కల్తీ నిర్ధారణ అవకాశం లేకపోవడంతో గుజరాత్ ల్యాబ్ కు శాంపిల్స్ పంపామన్నారు. జూలై 16, 23 తేదీల్లో టీటీడీకి అందిన రిపోర్టుల్లో ఏఆర్ ఫుడ్స్ పంపిన నెయ్యి కల్తీ అయినట్లు గుర్తించామన్నారు. దీంతో షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. దీనిపై స్పందించిన ఏఆర్ ఫుడ్స్ తప్పు ఒప్పుకోలేదన్నారు. కాబట్టి కల్తీ నెయ్యి పంపిణీ చేసి కోట్లాది భక్తుల మనోభావాలు దెబ్బతీయడంతో పాటు ఆహార కల్తీ నిరోధక చట్టం కింద కూడా నేరానికి పాల్పడిందని నిర్ధారించినట్లు టీటీడీ తెలిపింది. దీంతో తిరుపతి పీఎస్ లో పలు క్రిమినల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసారు. వీటిని సిట్ కు బదిలీ చేయనున్నారు.

# బెజవాడ దుర్గమ్మ లడ్డూ కల్తీ ? తనిఖీల్లో షాకులు-హైదరాబాద్ కు శాంపిల్స్...!



అమరావతి :ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు కలిపిన వ్యవహారం ప్రకంపనలు సృష్టిస్తుండగా.. ఇప్పుడు విజయవాడ కనకదుర్గమ్మ దర్శనంలో ఇచ్చే లడ్డూ ప్రసాదంపైనా భక్తుల నుంచి భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. దీంతో తనిఖీలు చేపట్టిన అధికారులు ప్రాథమికంగా కొన్ని అంశాలు నిర్ధారించారు. తదుపరి పరీక్షల కోసం శాంపిల్స్ ను హైదరాబాద్ ల్యాబ్ కు పంపారు. బెజవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఏటా కోట్లాది మంది భక్తులు దర్శనం చేసుకునేందుకు ఇక్కడికి వస్తుంటారు. ఆ సమయంలో ఇచ్చే లడ్డూ ప్రసాదం నాణ్యంగా ఉండటం లేదన్న ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై ఇప్పటివరకూ మౌనంగా ఉంటూ వచ్చిన అధికారులు తిరుమలలో లడ్డూ వివాదం నేపథ్యంలో అలర్ట్ అయ్యారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ మేరకు బెజవాడ లడ్డూ ప్రసాదంపై దృష్టిసారించారు. బెజవాడ దుర్గమ్మ లడ్డూ ప్రసాదంపై ఫుడ్ సేఫ్టీ అధికారులు జరిపిన తనిఖీల్లో ప్రాథమికంగా కొన్ని లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అయితే వీటి ఆధారంగా ఇప్పుడే ఓ నిర్ధారణకు రాలేమని వారు చెప్తున్నారు. దీంతో వారు గుర్తించిన లోపాలను నిర్ధారించుకునేందుకు హైదరాబాద్ ల్యాబ్ కు లడ్డూ శాంపిల్స్ ను పరీక్షలకు పంపారు. భక్తుల నుంచి భారీ ఎత్తున వస్తున్న ఫిర్యాదులతో లడ్డూ తయారీలో వాడుతున్న డ్రైఫ్రూట్స్ నాణ్యతగా లేవని నిర్ధారించిన అధికారులు.. నెయ్యి, ఇతర పదార్థాల నాణ్యత నిర్ధారణ కోసం ల్యాబ్ కు పంపారు. అయితే ఈ రిపోర్టులు రావడానికి రెండు వారాలు పడుతుందని చెప్తున్నారు.

# జనసేనలో చేరికపై తేల్చేసిన దాడిశెట్టి రాజా..



అమరావతి :ఏపీలో రాజకీయం ఆసక్తికరంగా మారుతుంది. ఇటు లడ్డు వివాదం కొనసాగుతున్న వేళ.. అటు వైసీపీ ముఖ్య నేతలు పార్టీ మారుతున్నారు. మాజీ మంత్రి దాడిశెట్టి రాజా జనసేనలో చేరుతున్నట్టు కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతుంది. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న రాజా తన పార్టీ మార్పు పైన తేల్చి చెప్పారు. వైసిపి లోని మాజీ మంత్రులు, గోదావరి జిల్లా కాపు నేతలు జనసేనలో చేరుతున్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. ఆ జాబితాలో మాజీ మంత్రి దాడిశెట్టి రాజా పేరు కూడా ఉంది. అయితే తాను పార్టీ మారుతున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని రాజా ఖండించారు. తాను జనశంలోకి వెళ్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని నమ్మద్దని సూచించారు. ప్రస్తుతం తాను ఆరోగ్య రీచా హైదరాబాదులో ఉండాలని త్వరలోనే అందర్నీ కలుస్తానని ప్రకటించారు. ఈ మేరకు తుని నియోజకవర్గ పార్టీ నేతలకు సోషల్ మీడియా ద్వారా తన సమాచారం పంపించారు. తాను తునిలో లేని సమయంలో జనసేనలో చేరుతున్నట్లు ప్రచారం చేస్తున్నారని రాజా వివరించారు. తొలి నుంచి ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని తనకు సహకరించిన నియోజకవర్గ కార్యకర్తలను ఎప్పటికీ మర్చిపోను అని చెప్పారు. జగన్ హెూసన్న తన కార్యకర్తలను వీడి తాను వెళ్ళేది లేదని స్పష్టం చేశారు. ఎవరు ఇలాంటి ప్రచారం చేసిన నమ్మవద్దని.. అనారోగ్యం కారణంగానే చికిత్స కోసం హైదరాబాదులో ఉన్నానని వెల్లడించారు. తుని వచ్చిన వెంటనే కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేస్తానని రాజా స్పష్టం చేశారు. రాజా తో పాటుగా ఎమ్మెల్సీ తోటా త్రిమూర్తులు, మరో ఇద్దరు మాజీ మంత్రులు జనసేన చేరుతారంటూ జిల్లాలో ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే త్రిమూర్తులు దీనిపైన స్పష్టత ఇవ్వగా ఇప్పుడు రాజా తాను వైసీపీలోనే కొనసాగుతున్నట్లు తేల్చి చెప్పారు.

# దసరాకు సొంతూళ్లకు వెళ్లే వారికి ఏపీఎస్ఆర్టీసీ శుభవార్త.. స్పెషల్ బస్సులు..



అమరావతి : రెండు తెలుగురాష్ట్రాల్లో పెద్ద పండుగయిన దసరా పండుగ సంబరాలు రానే వచ్చాయి. ఈ పండుగను సొంతూళ్లలో జరుపుకునేందుకు ప్రజలు పట్టణాల నుంచి భారీగా తరలివెళ్లనున్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం ఇతర పట్టణాలకు వెళ్లినవారంతా ఇలాంటి పండుగ సమయాల్లో సొంతూళ్లకు వెళ్లేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. ఈ పండుగకు సొంత ప్రాంతాలకు వెళ్లే వారికి ఏపీఎస్ఆర్టిసి భారీ శుభవార్త చెప్పింది. దసరా ఉత్సవాలను దృష్టిలో పెట్టుకోని ఎపీఎస్ఆర్టిసి ఇప్పటి నుంచే రంగం సిద్ధం చేసుకుంటుంది. పండుగ వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని బస్సు సర్వీసులను నడిపేందుకు సంస్థ ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసుకుంటుంది. దసరా పండుగ అనగానే విజయవాడ కనకదుర్గమ్మ ఆలయమే అందరికీ గుర్తొస్తుంది. ఈ పండుగవేళ ఎక్కడెక్కడివారంతా అమ్మవారి దర్శనానికి బయలుదేరుతారు. ఇక, ఈ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3వ తేది నుంచి 12వ తేది వరకు జరగనున్నాయి. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు అమ్మవారి దర్శనార్థం పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. దసరా పండుగకు రాష్ట్రంలోని విద్యాసంస్థలకు భారీగా సెలవులు రావడంతో చాలామంది తమ సొంతూళ్లకు వెళ్లేందకు ఆసక్తి కనబరుస్తారు. ఇలాంటి సమయంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఏపీఎస్ఆర్టిసి అక్టోబర్? 3వ తేది నుంచి 15వ తేది వరకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపింది.

**13 రోజులు స్పెషల్ బస్సులు..**

మొత్తం 13 రోజులపాటు ఈ స్పెషల్ బస్సులను నడిపేందుకు ఏపీఎస్ఆర్టిసి సిద్ధమైంది. ఇక, ఈ ఏడాది అన్ని మార్గాల్లో కంటే హైదరాబాద్‌కు అత్యధికంగా 353 బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ఎందుకంటే, హైదరాబాద్ వంటి నగరానికి ఉపాధి కోసం వెళ్లిన వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. వారిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తర్వాత రాజమహేంద్రవరం రూట్?కి స్పెషల్ బస్సులు ఏర్పాటు చేశారు. స్పెషల్ బస్సుల్లో భాగంగా మొదటి మూడు రోజులు 37 సర్వీసులు చొప్పున నడుపుతున్నట్లు అధికారులు తెలిపారు. అక్టోబర్? 8 నుంచి బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచుతున్నట్లు అధికారులు వివరించారు.

# 'Those Refugees Who Came From PoK...Sorry...Kashmiri Pandits': Rahul Gandhi's Slip Of Tongue Draws BJP Ire

Senior Congress leader Rahul Gandhi had a slip of tongue during his speech at a rally in Jammu and Kashmir on Wednesday (September 25), where polling for the second phase of the assembly elections is ongoing. Meaning "Kashmiri Pandits" , he instead said "refugees from PoK (Pakistan-occupied Kashmir)" and, realising his mistake, quickly corrected himself.Gandhi said the promise made by former prime minister Manmohan Singh to the refugees who have come from PoK will be fulfilled. He then said "sorry" and changed it to the "promise made to Kashmiri Pandits". "Those refugees who came from PoK, the promises made to them by Manmohan Singh ji will be fulfilled… Sorry… Kashmiri Pandits…promises made to Kashmiri Pandits will be fulfilled," he said at the public gathering.But, this did not go unnoticed and gave plenty of ammo to the ruling BJP. Senior party leader Amit Malviya, in a jibe at Gandhi, said overseas Congress leader Sam Pitroda wants everyone to believe "he is not Pappu anymore". He said the Leader of the Opposition in Lok Sabha could not distinguish between PoK refugees and Kashmiri Pandits."Then Sam Pitroda wants us to believe that he isn't Pappu anymore… a man who is the Leader of Opposition can't distinguish between refugees from PoK and Kashmiri Pandits. The mess in Kashmir is a legacy of Jawaharlal Nehru. As if that wasn't enough, we now have Rahul Gandhi also," he said in a post on X with a video of the speech.Andhra Pradesh BJP leader Vishnu Vardhan Reddy said "no matter how hard you try to hide the truth, it eventually comes out". "…Kudos to Rahul Gandhi for speaking the actual truth, even though by mistake.." he wrote on social media.In another post, Reddy said: "So basically, Rahul Gandhi is saying in Jammu that 'the Indian govt is an outsider for the people of J&K, so it's an injustice for them'. But same Congress & their allies always advocate for talks with Pakistan regarding Kashmir. So, for him, the Indian govt is an outsider, but Pakistan is not."Gandhi addressed two rallies in J&K - one in Jammu and the other at Sopore. In both the public gatherings,

# Big action on Vinesh Phogat, NADA issued notice, will have to reply within 14 days

Indian veteran wrestler Vinesh Phogat has been issued a notice by the National Anti-Doping Agency (NADA). Vinesh is currently busy preparing for the Haryana Legislative Assembly Election 2024. Meanwhile, her tension has increased.

**NADA issued notice to Vinesh Phogat.**

NADA Sends Notice To Vinesh Phogat: Indian veteran wrestler Vinesh Phogat has been in constant discussions for some time now. In the Paris Olympics 2024, she could not win a medal in the women's 50 kg category due to being just 100 grams overweight. After this she announced her retirement. Then she joined the Congress party along with her fellow wrestler Bajrang Punia. Vinesh is now contesting the upcoming Haryana assembly elections from Julana constituency. Meanwhile, her troubles have increased. A notice has been issued to her by the National Anti-Doping Agency (NADA) and she has been asked to respond within 14 days.



**NADA issued notice to Vinesh Phogat**

The National Anti-Doping Agency (NADA) has sent a notice to wrestler Vinesh Phogat for failure to provide information about her place of residence and has sought a reply within 14 days. NADA issues this notice in case the athlete does not appear at the scheduled time and place for the dope test as it is considered a violation of the rules. All the players registered in NADA's Registered Testing Pool (RTP) are required to give information about their availability for dope testing and Vinesh is also included in these players.According to the rule, if the player is not available at the place where he has given the information, then it is considered a failure to give information about the whereabouts. In its notice, NADA told Vinesh that she had made a mistake by not giving information about her place of residence as she was not available for dope testing at her home in Kharkhauda village of Sonipat on September 9.

**Vinesh Phogat has a chance to give clarification**

In the notice issued by NADA to Vinesh, she has been given an opportunity to give her explanation before taking a final decision in this matter. NADA's notice said, 'You are given a formal notice to inform about the clear failure to comply with the requirements related to the location of residence under the anti-doping rules. You are asked to explain this before taking a final decision on this matter. A Dope Control Officer (DCO) was sent to that place on that day to investigate you but he was unable to do so because you were not present at that place.'Vinesh will either have to admit the violation or provide evidence that she was present at that place for about 60 minutes. But it can be mentioned here that failure to provide accommodation is not a violation of anti-doping rules. NADA can take any action against the athlete only if a player violates the rules related to venue information three times in 12 months.

# Sanjay Raut Gets 15 Days Imprisonment, 25K Fine In Defamation Case By Medha Kirit Somaiya

A Mumbai court on Thursday convicted Shiv Sena (UBT) leader Sanjay Raut in the criminal defamation case on a complaint filed by Dr. Medha Kirit Somaiya, wife of BJP leader Kirit Somaiya.The court has imposed a fine of Rs 25000 on Raut and sentenced him to 15 days of imprisonment in the defamation case.The case was filed by Dr. Medha Somaiya after Raut allegedly made defamatory remarks against her, accusing her and her husband Kirit Somaiya of involvement in a Rs 100 crore corruption case related to the construction of public toilets under Mira Bhayander Municipal Corporation's jurisdiction.On April 12, 2022, Raut had written an article in Samna Online, alleging that Medha Somaiya used political power to get a contract for construction of public toilets under Mira Bhayander Municipal Corporation's jurisdiction and was involved in a corruption case.Dr Somaiya filed a criminal defamation case against Raut, stating that his article caused her mental stress. She further alleged that her relatives and friends have grown suspicious of her and have started asking her questions after this article by Raut. The complaint further states that these claims by Raut have marred her and her family's image in society. She further told the court that she feels ashamed because of all these developments which are a direct consequence of Raut's defamatory article in Samna.Dr Somaiya further submitted in court that after Raut's article, a news channel also ran a news piece saying that she was involved in a "toilet scam." She told the court that the article has caused serious harm to her and her family's reputation in society.Today, the Metropolitan Magistrate 25th Court, Mazgaon convicted Sanjay Raut in this complaint filed by BJP leader Kirit Somaiya's wife Dr. Medha Somaiya.

# Bengaluru Horror - 'I Cut Her Body into 59 Pieces': Mahalakshmi Murder Suspect's Diary Found

Bhubaneswar: The main accused in the gruesome murder of 29-year-old Mahalakshmi in Bengaluru whose dismembered body was found in the refrigerator, was found dead, hanging from a tree in Odisha . A diary recovered from the accused, has his written confession of the murder and that he had dismembered the woman's body.

**'I Cut Her Body into 59 Pieces': Mahalakshmi Murder Case Suspect**

The police on Wednesday also recovered a diary, believed to be belonging to the deceased man Mukti Ranjan Ray, in which he confessed to killing the woman whose dismembered body was found in the fridge of her house in the southern metropolis. "We have recovered the body of Mukti Ranjan Ray hanging from a tree. The body was handed over to his family after conducting post-mortem examination," Dhusuri Police Station IIC, Santanu Jena, said.The SP said the police recovered a diary of Ray in which he confessed that he had dismembered the body of the Bengaluru woman to 59 pieces after killing her. He had returned to the village from Bengaluru after the murder.

**Bengaluru Fridge Murder Suspect Found Dead, Suicide Suspected**

The Odisha police found a man, the key suspect in the brutal killing of a woman in Bengaluru, hanging from a tree in Bhadrak district, an officer said.Bhadrak SP Varun Guntupalli said Ray (30), a resident of Bhuinpur Village under Dhusuri Police Station, was the prime suspect in the woman's murder. He was allegedly on the run following the discovery of the body parts of Mahalakshmi, a 29-year-old



woman. Earlier on the day, Karnataka Home Minister G Parameshwara had said the police have information about the presence of the suspect in Odisha , and teams formed to crack the case have been sent there to nab him.Asked whether the Karnataka police had contacted Bhadrak police, Jena said, "We had received a message, but no representative of the Karnataka police has reached here." The maggot-infested body of Mahalakshmi, chopped into several pieces and stuffed into the fridge, was found by her mother and elder sister at her Vyalikaval home on Saturday.Victim's Estranged Husband Suspected Mahalakshmi's Affair with MuktiAccording to sources, Mukti had opposed Mahalakshmi's closeness with another man. However, it is still unknown who the another person was. The deceased woman's estranged husband on Sunday expressed suspicion about the involvement of a man known to Mahalakshmi, who had been living alone, in her neighbourhood. Earlier, Mahalakshmi's estranged husband said he suspected the role of Ashraf, who he had identified as her lover. According to reports, both the husband and the victim were living separately.According to police in Bengaluru, the suspect and the woman were working in a garment shop where they met and become friends. The two were in a relationship. Mahalakshmi was allegedly pressuring him to marry her. This led to constant arguments between them and led to an altercation. Apparently irked over this, the accused, who is allegedly very short-tempered, killed Mahalakshmi and later dismembered her body, police said, citing preliminary investigation.

**Mahalakshmi Murder Case, Rerun of Shraddha Walker Murder**

A Shraddha Walker murder case rerun has surfaced from Karnataka's Bengaluru after a 29-year-old woman's chopped body into over 50 pieces was found stuffed in a refrigerator of a room. According to the police, the incident may have happened 4-5 days ago and is being probed as a murder. Amid this, a video has surfaced showing how victim woman Mahalakshmi's family including her mother and sister found about the incident.In the 44-second clip, her mother and sister are seen entering the room where she was staying. They took a round in the 1-room set which was smelling badly. Looking for their daughter, one of the persons opened the fridge and were shocked to see her body parts stuffed inside the refrigerator. They rushed outside shouting.Senior police officers reached the spot and barricaded the road leading to the building where the body was found in a single bedroom house, where the victim was staying alone. Police suspect it to be a case of murder, which took place about a week ago. An investigation has been launched into the case. The incident was a stark reminder of the brutal murder of Shraddha Walker by her live-in partner Aftab Poonawalla on May 18, 2022 at Mehrauli in Delhi.

రాయల్ సినిమా




# బాలయ్య డ్రీమ్ ప్రాజెక్ట్.. క్లిక్కయితే ఆ దర్శకుడికే..

నందమూరి నటసింహం బాలకృష్ణ కెరియర్ లో 'ఆదిత్య 369' సినిమాకి ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. తెలుగులో ఫస్ట్ సైన్స్ ఫిక్షన్ చిత్రంగా ఈ సినిమా వచ్చింది. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో 1991లో వచ్చిన ఈ సినిమా అప్పట్లో కమర్షియల్ గా కూడా మంచి ప్రాఫిట్స్ అందించింది. టాలీవుడ్ లో ఎవర్ గ్రీన్ సినిమాల జాబితాలో 'ఆదిత్య 369' సినిమా కూడా స్థానం సంపాదించుకుంది. మూడు డిఫరెంట్ టైం లైన్స్ లో ఈ సినిమా కథని సింగీతం చెప్పారు. టైం ట్రావెల్ కాన్సెప్ట్ తో తెరకెక్కింది.ఈ సినిమా తర్వాత కూడా ఇండియాలో టైం ట్రావెల్ కాన్సెప్ట్ లతో మూవీస్ ఎవరు చేసే సాహసం చేయలేదు. బాలకృష్ణకి కూడా 'ఆదిత్య 369' సినిమా అంటే ప్రత్యేమైన అభిమానం ఉంది. అందుకే దానికి సీక్వెల్ చేస్తానని ప్రకటించారు. 'ఆదిత్య 999' టైటిల్ తో మూవీ చేస్తానని, దానికి తానే దర్శకత్వం వహిస్తానని బాలకృష్ణ గతంలో ప్రకటించారు. అలాగే మోక్షజ్ఞ ఎంట్రీ కూడా 'ఆదిత్య 999' సినిమాతోనే ఉంటుందని బాలయ్య తెలిపాడు.అయితే బాలకృష్ణ హఠాత్తుగా మళ్ళీ ఈ 'ఆదిత్య 999' సినిమాని హోల్డ్ లో పెట్టారు. ఎందుకంటే మరోవైపు ప్రశాంత్ వర్మ చేతుల మీదుగా తన కొడుకు మోక్షజ్ఞని లాంచ్ చేస్తున్నారు. సూపర్ హీరో కాన్సెప్ట్ తో ఈ చిత్రం తెరకెక్కనుంది. ఈ సినిమా హిట్ కొడితే ప్రశాంత్ వర్మకి బాలయ్య మరో ఆఫర్ ఇవ్వబోతున్నారంట. అదే 'ఆదిత్య 999'. ఈ సినిమా దర్శకత్వ బాధ్యతలని బాలయ్య ప్రశాంత్ వర్మకి అప్పగించే అవకాశం ఉందంట. ఇప్పటికే ప్రశాంత్ వర్మకి ఒక మాట చెప్పి ఉంచారని టాక్.అలాగే 'భైరవద్వీపం' సీక్వెల్ బాధ్యతలు కూడా ప్రశాంత్ వర్మకి ఇవ్వొచ్చనే టాక్ వినిపిస్తోంది. ఈ రెండు సినిమాలని మోక్షజ్ఞతోనే చేయడానికి బాలకృష్ణ ప్లాన్ చేస్తున్నారు. మరి మోక్షజ్ఞకి ప్రశాంత్ వర్మ ఎలాంటి సక్సెస్ ఇస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. నందమూరి ఫ్యాన్స్ కూడా ఈ సినిమా కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ప్రశాంత్ వర్మ ప్రస్తుతం మోక్షజ్ఞ సినిమా ప్రీప్రొడక్షన్ వర్క్ లో ఉన్నారు. అలాగే హీరోయిన్ కోసం వెదుకుతున్నారు.సుధాకర్ చెరుకూరి, తేజస్విని నందమూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. రెండు, మూడు నెలల్లో ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అవుతుందని గతంలో బాలయ్య ఇంటర్వ్యూలో కన్ఫర్మ్ చేశారు. అలాగే మోక్షజ్ఞ కోసం చాలా మంది దర్శకులు లైన్ అప్ లో ఉన్నారని ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

## కార్తీ సినిమాకు యునానిమస్ హిట్ టాక్..!



కార్తీ అరవింద్ స్వామి లీడ్ రోల్ లో ప్రేమ్ కుమార్ డైరెక్షన్ లో తెరకెక్కిన సినిమా మేయలగన్. తెలుగులో ఈ సినిమా సత్యం సుందరం గా రిలీజ్ అవుతుంది. శుక్రవారం రిలీజ్ అవుతున్న మేయగలన్ సినిమాకు స్పెషల్ ప్రీమియర్స్ వేయగా సినిమాకు యునానిమస్ పాజిటివ్ టాక్ వచ్చింది. ప్రేమ్ కుమార్ ఇదివరకు 96 సినిమా చేశారు. విజయ్ సేతుపతి త్రిష జంటగా నటించిన ఆ సినిమా కూడా సూపర్ హిట్ అయ్యింది. ఫెయిల్యూర్ లవ్ స్టోరీని ప్రేమ్ కుమార్ ఎంతో హృద్యంగా చెప్పారు. ఇక ఆ సినిమాకు గోవిన్ వసంత్ అందించిన మ్యూజిక్ నెక్స్ట్ లెవెల్ అని తెలిసిందే.కార్తీ మేయలగన్ సినిమాకు కూడా ప్రేం కుమార్ గోవింద్ వసంత్ నే మ్యూజిక్ డైరెక్టర్ గా పెట్టుకున్నారు. ఈ సినిమా టీజర్, ట్రైలర్ తోనే సంథింగ్ స్పెషల్ అనిపించింది. ఇద్దరు కజిన్స్, అదే బావ, బామ్మర్ది మధ్య జరిగే కథ. వారి మధ్య అనుబంధం.. ప్రేమ ఇలా సినిమా కథ అంతా వారి చుట్టే తిరుగుతుంది. ఈ సినిమా ప్రీమియర్ షో చూసిన వారంతా తప్పకుండా అందరు చూడాల్సిన సినిమా అని అంటున్నారు.కథ కథనం ఎమోషనల్ పార్ట్ ఇలా అన్ని అంశాల్లో ప్రేమ్ కుమార్ మరోసారి అదరగొట్టాడని అంటున్నారు. ముఖ్యంగా ఈ సినిమా తమిళ సంప్రదాయాల గురించి చెబుతూ ప్రతి ఒక్కరిని తమ చిన్నతనానికి తీసుకెళ్లేలా చేస్తుందని అంటున్నారు. ముఖ్యంగా సినిమాలో జల్లికట్టుకి సంబంధించిన సీన్స్ ఉన్నాయని అవి అద్భుతంగా వచ్చాయని అంటున్నారు. ఐతే తమిళ్ లో మేయలగన్ సినిమాను తెలుగులో సత్యం సుందరం అని రిలీజ్ చేస్తున్నారు.మరి ఎక్కువగా తమిళ నేటివిటీ ఉన్న ఈ సినిమా తెలుగు ఆడియన్స్ కు ఎంత నచ్చుతుంది అన్నది చూడాలి. ఒకరోజు రాత్రిలో జరిగే కథగా మేయలగన్ అదే సత్యం సుందరం వస్తుంది. ఐతే తెలుగులో ఈ సినిమా ఎన్టీఆర్ దేవరకు పోటీగా వస్తుంది. తమిళ్ లో ఎలాగు సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది కాబట్టి అక్కడ పాస్ అయినట్టే. మరి తెలుగు రిజల్ట్ సంగతి ఏంటన్నది చూడాలి. మేయలగన్ సినిమాను 2D ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో సూర్య, జ్యోతిక కలిసి నిర్మించారు. కార్తీ ఖాతాలో మరో సక్సెస్ ఫుల్ సినిమాగా మేయలగన్ నిలుస్తుందా లేదా అన్నది శుక్రవారం ప్రేక్షకులు ఇచ్చే రివ్యూని బట్టి తెలుస్తుంది.

## మహేష్ తో ఇండియా భామకి ఛాన్సే లేదు!



సూపర్ స్టార్ మహేష్ –రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న సినిమా గురించి ఏ క్షణమైనా ఎలాంటి అప్ డేట్ అయినా వచ్చే అవకాశం ఉంది. వచ్చే నెలలో దసరా సందర్భంగా సినిమాకి సంబంధించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ తప్పక వస్తుందనే అంచనాలు భారీగా ఉన్నాయి అభిమానుల్లో. అయితే ఇందులో మహేష్ సరసన ఛాన్స్ అందుకునే భామ ఎవరు? అన్న దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.రాజమౌళి సినిమా అనౌన్స్ చేసిన దగ్గర నుంచి రాకుమారుడు సరసన హీరోయిన్ ఎవరవుతారు? అన్న దానిపై దేశ వ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో చాలా మంది బాలీవుడ్ స్టార్ హీరోయిన్ తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వినిపించింది. దీపికా పదుకోణే పేరు కూడా తెరపైకి వచ్చింది. కానీ ఆమె కల్కి లో లాక్ అవ్వడంతో రాజమౌళి ఆ ఛాన్స్ తీసుకోరని డిసైడ్ అయిపోయారు.ఇంకా కరీనా కపూరా?న్, ప్రియాంక చోప్రా ఇలా టాప్ హీరోయిన్ల పేర్లు తెరపైకి వచ్చాయి. మరికొన్నిరోజులకు ఇది అంతర్జాతీయ ప్రాజెక్ట్ కాబట్టి బాలీవుడ్ భామల్ని ఎందుకు తీసుకుటారని ప్రచారం సాగింది. ఈ నేపథ్యంలో కొంతమంది హాలీవుడ్ భామల పేర్లు సైతం తెరపైకి వచ్చాయి. ఇండోనేషియా తార చెల్సియా ఎలిజిబెత్ తో పాటు మరో ఇద్దరు భామల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి.తాజా అప్ డేట్ ఏంటి? అంటే సినిమాలో హీరోయిన్? అన్నది కేవలం హాలీవుడ్ నుంచే తీసుకుంటు న్నారుట. బాలీవుడ్ ఆలోచనే రాజమౌళికి లేదని ఆయన సన్నిహిత వర్గాల నుంచి లీకైంది. అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్ట్ కావడంతో అక్కడ మార్కెట్ని ఆధారంగా చేసుకుని కీలక పాత్రలకు అక్కడ నటీనటులకు పెద్ద పీట వేస్తున్నట్లు లీకులందుతున్నాయి.


## అవెంజర్స్, బ్యాట్ మ్యాన్.. ఒక దేవర..!



ఎన్టీఆర్ కొరటాల శివ కాంబోలో జనతా గ్యారేజ్ తర్వాత చేసిన సినిమా దేవర. దేవర పార్ట్ 1 మరికొద్ది గంటల్లో ప్రేక్షకుల ముందుకు వస్తుంది. పాన్ ఇండియా లెవెల్ లో సినీ ప్రియులంతా కూడా ఈ సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎన్ టీ ఆర్ ఫ్యాన్స్ అయితే తమ హీరో మాస్ స్టామినా ఏంటో చూపించడానికి సిద్ధంగా ఉన్నారు. ఎన్టీఆర్ దేవర సినిమాలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించగా అనిరుద్ రవిచంద్రన్ మ్యూజిక్ అందించారు.దేవర కు అనిరుద్ ఇచ్చిన హై మామూలుగా లేదు. ఇప్పటికే కోలీవుడ్ లో సంచలన సంగీత దర్శకుడిగా తన హవా కొనసాగిస్తున్న అనిరుద్ దేవర కు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాడు. మొదటి దేవర ముంగింట సాంగ్ నుంచి చుట్టమల్లె ఇక ఫియర్ సాంగ్ ఇవన్నీ కూడా సినిమా పై అంచనాలను రెట్టింపు చేస్తూ వచ్చారు. ఇక సినిమా గురించి అనిరుద్ చాలా గొప్పగా మాట్లాడారు.ఇంత గొప్ప సినిమా ఎలా రూపొందించారా అని ఆశ్చర్యం కలుగుతుందని అన్నారు. తాను కూడా హైదరాబాద్ లో ఫ్యాన్స్ తో కలిసి ఈ సినిమా చూస్తానని అన్నారు. అవెంజర్స్, బ్యాట్ మెన్ సినిమాలు చూస్తున్న ఫీల్ దేవర కు వస్తుందని అన్నారు. అంతేకాదు దేవరలో ఇది ఉంది అది లేదని కాదు యాక్షన్, సెంటిమెంట్, డ్రామా అన్ని అంశాలు ఉన్నాయని అనిరుద్ చెప్పాడు. ముఖ్యంగా అనిరుద్ చెప్పిన అవెంజర్స్, బ్యాట్ మ్యాన్ సినిమాల థ్రిల్ దేవర ఇస్తుందని చెప్పగానే ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు.పాన్ ఇండియా కాదు పాన్ వరల్డ్ వైడ్ గా దేవర ఫీవర్ మొదలైంది. ఈరోజు అర్ధరాత్రి నుంచి దేవర ప్రీమియర్స్ మొదలవుతున్నాయి. కచ్చితంగా ఎన్ టీ ఆర్ మాస్ స్టామినా ఏంటన్నది బాక్సాఫీస్ దగ్గర చూపించేలా దేవర 1 ఉంటుందని అంటున్నారు. ఈ సినిమాలో ఎన్ టీ ఆర్ డ్యుయల్ రోల్ చేయగా సినిమాలో ఫ్యాన్స్ విజిల్స్ వేసే యాక్షన్ సీన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉంటాయని అంటున్నారు. మరి దేవర ఫైనల్ రిజల్ట్ ఎలా ఉంటుందో చూడాలి. కొరటాల శివ, ఎన్టీఆర్ ఇద్దరు సినిమా మీద చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నారు.

## పుష్పరాజ్ అడ్డాలో జక్కన్నకి ఏం పని...?

అల్లు అర్జున్ ఫ్యాన్స్ తో పాటు తెలుగు సినీ ప్రేమికులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'పుష్ప 2' సినిమా ఈ డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ భారీ బడ్జెట్ సీక్వెల్ చిత్రీకరణ ముగింపు దశకు చేరుకుంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన ప్రత్యేక సెట్ లో సినిమా షూటింగ్ ను నిర్వహిస్తున్నారు. ఆ సమయంలోనే అనుకోని అతిథి అన్నట్లుగా రాజమౌళి పుష్ప2 సెట్ లో ఎంట్రీ ఇచ్చారట. రాజమౌళి రాకతో పుష్ప 2 యూనిట్ సభ్యులు అంతా సర్ప్రైజ్ అయ్యారని తెలుస్తోంది. సుకుమార్ తో ఉన్న అనుబంధం తో జక్కన్న పుష్ప రాజ్ సెట్ కి వెళ్లారు.రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో చేయబోతున్న సినిమా ప్రీ ప్రొడక్షన్ వర్క్ లో ఉన్నారు. వచ్చే ఏడాది ఆరంభంలో సినిమాని పట్టాలెక్కించేందుకు గాను సెట్ వర్క్ తో పాటు పలు ప్రీ ప్రొడక్షన్ వర్క్ ను రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహిస్తున్నారు. ఆ సమయంలోనే పక్కన పుష్ప 2 సినిమా షూటింగ్ జరుగుతుందని తెలిసిన రాజమౌళి అక్కడకు వెళ్లారట. రాజమౌళి రాక తో సుకుమార్ సంతోషం వ్యక్తం చేశారు. చిత్ర యూనిట్ సభ్యులను పరిచయం చేయడంతో పాటు, సినిమా గురించిన పలు విషయాలను రాజమౌళి తో సుకుమార్ చర్చించారు. దాదాపు 30 నిమిషాల పాటు జక్కన్న పుష్పరాజ్ అడ్డాలో ఉన్నారు.పుష్ప 2 సినిమా కు సంబంధించిన ఒక సన్నివేశం చిత్రీకరణ ను రాజమౌళి అక్కడే ఉండి శ్రద్ధగా గమనించినట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. సుకుమార్ సీన్ క్రియేషన్ ను రాజమౌళి చూసి చాలా బాగా తీశారంటూ అక్కడికి అక్కడే అభినందించారట. పుష్ప 2 సినిమా సెట్ లో రాజమౌళి చేసిన సందడి తాలూకు వీడియో ను సినిమా విడుదల సమయంలో లేదా ముందే యూట్యూబ్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. టాలీవుడ్ లో ఇలాంటి కలయికలు అరుదుగా జరుగుతూ ఉంటాయి. అందుకే పుష్ప 2 సెట్ లో రాజమౌళి అనే వార్తలు అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి.టాలీవుడ్ స్టార్ దర్శకులు అయిన రాజమౌళి, సుకుమార్ లు మంచి స్నేహితులు. ఇద్దరి కాంబోలో గతంలో పలు ఇంటర్వ్యూలు వచ్చాయి. ఒకరి సినిమాలను మరొకరు అభినందించుకోవడం మనం చూస్తూ ఉంటాం. పాన్ ఇండియా స్టార్ దర్శకుడిగా పేరు దక్కించుకున్న రాజమౌళి కి సుకుమార్ ఫిల్మ్ మేకింగ్ అంటే చాలా ఇష్టం. ఆ విషయాన్ని రాజమౌళి పలు వేదిక ల మీద చెప్పుకొచ్చారు. సుకుమార్ సైతం రాజమౌళి సినిమాలను, ఆయన మేకింగ్ ను ప్రశంసించిన సందర్భాలు చాలానే ఉన్నాయి. ఆ అనుబంధంతోనే సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న పుష్ప 2 సినిమా సెట్స్ లో రాజమౌళి సందడి చేశారనే టాక్ వినిపిస్తోంది.



రాయల్ స్పోర్ట్స్



## మను బాకర్ ఒలింపిక్స్ పిస్టల్ ధర రూ.కోటి? డబుల్ మెడలిస్ట్ స్పందన ఏంటంటే?

పారిస్ ఒలింపిక్స్‌లో మను బాకర్ రెండు పతకాలు సాధించిన సంగతి తెలిసిందే. ఒకే ఎడిషన్‌లో డబుల్ మెడల్స్ విజేతగా నిలిచిన తొలి అథ్లెట్‌గా రికార్డు సృష్టించింది.అప్పట్నుంచి మనుబాకర్ హాట్ టాపిక్‌గా మారిపోయింది. ఇటీవల ఆమెపైనా కొందరు సోషల్ మీడియా వేదికగా కామెంట్లు చేస్తుండటం గమనార్హం. ఎక్కడికెళ్లినా పతకాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఏంటనే ప్రశ్నలు నెటిజన్ల నుంచి వచ్చాయి. వాటికి ఆమె దీటుగానే స్పందించి సమాధానం ఇచ్చింది. ఇప్పుడు ఒలింపిక్స్‌లో తాను వాడిన పిస్టల్ ధరపై నెట్టింట చర్చకు తెరలేసింది. కొందరు దాని ఖరీదు రూ. కోటి వరకు ఉంటుందని చెబుతుండగా.. అంతకంటే ఎక్కువే ఉంటుందని మరికొందరి వాదన. దీనిపై ఒలింపిక్ పతకాల విజేత మను బాకర్ స్పందించింది. అంత ధర ఉండదని.. ఎక్కువగా ఊహించుకోవాల్సిన అవసరం లేదంటూ వ్యాఖ్యానించి ంది.''కోట్ల రూపాయలా? అంత ఊహించుకోవాల్సింది లేదు. అది రూ. 1.5 లక్షల నుంచి రూ. 1.85 లక్షల వరకు ఉండొచ్చు. అదీనూ ఒకేసారి పెట్టి కొనుగోలు చేశా. ఇక్కడ కూడా ధరల్లో కొంచెం అటుఇటూ తేడాగా ఉంటుంది. మోడల్‌ను బట్టి ధర మారుతూ ఉండటం సహజం. కొత్తదైతే ఒక ధర, సెకండ్ హ్యాండ్ పిస్టల్ అయితే మరొక ధర ఉంటుంది. క్రీడల్లో మనం ఒక స్టేజ్‌కు వచ్చాక.. కొన్ని కంపెనీలు పిస్టళ్లను ఉ చితంగానూ ఇస్తాయి'' అని మను బాకర్ వెల్లడించింది.

**షూటింగ్ కాకుండా...**

షూటింగ్ కాకుండా ఇంకేం చేయడానికి ఇష్టపడతావని మను బాకర్‌కు గతంలో ఓ ప్రశ్న ఎదురైంది. దానికి ఆమె ఇచ్చిన సమాధానం అభిమానులను ఆకట్టుకుంది. ఆగ్రహం వచ్చినప్పుడు ఎలా స్పందిస్తారనే ప్రశ్నకూ బదులిచ్చింది. ''షూటింగ్‌ను ప్రేమిస్తూనే ఉంటా. నాకదే జీవితం. వీలైనంతకాలం షూటింగ్ చేస్తూనే ఉ ంటా. దేశం కోసం పతకాలు సాధించేందుకు ప్రయత్నిస్తూనే ఉ ంటా. ఇతర పనులను చేయడానికి సిద్ధమైనప్పటికీ.. షూటింగ్‌కే నా మొదటి ప్రాధాన్యం. చాలామంది నాకు కోపం రాదనుకుంటారు. కానీ, నేనూ అప్పుడప్పుడు ఆగ్రహానికి లోనవుతా. దాని నుంచి కూడా ఏదైనా పాజిటివ్ అంశాలు నేర్చుకొనేందుకు చూస్తా. క్రీడాకారిణిగా ఇది చాలా ముఖ్యమైన ప్రక్రియ'' అని బాకర్ తెలిపింది.

## అప్పుడు ఓ సినీ నటితో డేటింగ్‌లో ఉన్నా.. ఆసీస్ పర్యటనలో రావద్దని చెప్పినా వినలేదు: యువీ



భారత్ టీ20, వన్డే ప్రపంచ కప్‌లను నెగ్గడంలో అతడిది కీలకపాత్రే. ఆల్‌రౌండర్‌గా జట్టు విజయాల్లో ముఖ్య భూమిక పోషించిన అతడి వ్యక్తిగత విషయాలు కూడా సంచలనమే.నోటిలో నుంచి రక్తం వచ్చినా మైదానంలో తన పోరాటం మాత్రం ఆపలేదు. క్యాన్సర్ నుంచి కోలుకొని బయటపడి ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. ఇప్పటికే అర్థమై ఉంటుందిగా అతడే టీమ్‌ఇండియా స్టార్ యువరాజ్ సింగ్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయం వెల్లడించాడు. గతంలో తాను ఓ సినీ నటితో డేటింగ్ చేసినట్లు పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా పర్యటనకు (2007/08) వెళ్లినప్పుడు ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకున్నాడు. అప్పుడే మంకీ గేట్ వివాదం తీవ్రస్థాయిలో బయటపడింది. ఇరు జట్ల మధ్య ఉద్విగ్న వాతావరణం కనిపించింది. అలాంటి సమయంలోనూ యువీ డేటింగ్‌తో బిజీగా ఉండటం గమనార్హం.''గతంలో నేను ఓ సినీ నటితో డేటింగ్ చేశా. ఆ సమయంలో ఆమె కూడా చాలా ఉన్నత స్థాయిలో ఉంది. అడిలైడ్‌లో షూటింగ్ కోసం వచ్చింది. మేం కాన్‌బెర్రాలో ఉన్నాం. అప్పుడే ఒక మాట చెప్పా. 'దయ చేసి నువ్వు ఇక్కడికి రావద్దు. నేను గేమ్‌పై దృష్టిపెట్టాలి. ఇది ఆసీస్‌తో టెస్టు సిరీస్' అని అన్నా. కానీ ఆమె మాత్రం మా వెనకనే కాన్‌బెర్రాకు వచ్చేసింది. అప్పటికే నేను తొలి రెండు టెస్టుల్లో పెద్దగా పరుగులు చేయలేదు. ఆమెను చూశాక 'నువ్వు ఇక్కడేం చేస్తున్నావు?' అని అడిగా. 'నీతో సమయం గడుపుదామని వచ్చా'నని చెప్పింది. ఆమెతో ఆ రోజు ఉండిపోయా. 'ఇక నువ్వు నీ కెరీర్ మీద దృష్టిపెట్టు. నేను నా పని మీద ఉంటా'నన్నా. ఆసీస్ పర్యటన ఎంత కఠినమో తెలిసిందే కదా. ఆ తరువాత కాన్‌బెర్రా నుంచి అడిలైడ్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యా. నా సూట్‌కేస్‌ను తనే ప్యాక్ చేసింది.ప్రయాణం చేయాల్సిన రోజు ఉదయం నా షూ ఎక్కడ అని అడిగా. వాటిని కూడా ప్యాక్ చేసినట్లు చెప్పింది. మరి నేను బస్సులో ఎలా వెళ్లాలి అని అడిగా. తన షూ వేసుకొని వెళ్లమని చెప్పింది. అప్పుడు తనకు పింక్ స్లిప్పర్లు ఉన్నాయనుకుంటా. ఓరి దేవుడా నాకెంత కష్టం వచ్చిపడిందనుకున్నా. వాటిని వేసుకొని నిదానంగా బస్సు దగ్గరకు వచ్చేశా. నా లగేజీ బ్యాగ్‌ను అడ్డుపెట్టుకుని కనిపించకుండా చేశా. అయితే, సహచరుల్లో కొందరు చూసేశారు. చప్పట్లు కొట్టి మరీ ఆట పట్టించారు. వేరేవి తీసుకొనేవరకూ పింక్ స్లిప్పర్లతోనే ప్రయాణించా'' అని యువరాజ్ గుర్తు చేసుకున్నాడు. ఆ సినీ నటి ఎవరనేది యువీ వెల్లడించలేదు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com